ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 26, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు



## వాడవాడకు పువ్వాడ

55వ డివిజన్‌లో మంత్రి పర్యటన

మంత్రి పువ్వాడ దృష్టికి పలు సమస్యలు

తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

16లో...



# కుందేడు అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు

## దద్దరిల్లిన దండకారణ్యం

ముగ్గురు డీఆర్జీ జవాన్‌లు మృతి

వరుస సంఘటనలతో భద్రతా బలగాల ఆందోళన

చర్ల, ప్రభాతవార్త

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా జేగురుగొండ పోలీసే స్టేషన్ పరిధిలోని కుందేడు అటవీ ప్రాంతంలో శనివారం మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో మావోయిస్టులే లక్ష్యంగా కూంబింగ్ చేపట్టిన డిఆర్జీ బలగాలకు మావోలు తారసపడడంతో తిరుప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో ముందుగానే భద్రత బలగాల రాకను పసిగట్టిన మావోలు ఈ ప్రాంతంలో మాటు వేసి భద్రత బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. మావోయిస్టులకు దిగడంతో విధిగా డీఆర్జీ బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరు వర్గాల మధ్య కొద్దిసేపు పరస్పర కాల్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు డీఆర్జీ జవాన్లు మృతిచెందారు.

దండకారణ్యంలో సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టులు వరుస అలజడులకు పాల్పడుతున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో వారి ఉనికి లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్ర, తెలంగాణ ఏవోబి ప్రాంతాలలో మావోయిస్టులకు భద్రత బలగాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంది. మావోయిస్టులకు పెట్టని కోటలా ఉన్న దండకారణ్యంలో మావోల ఏరివేత లక్ష్యంగా నిత్యం కూంబింగ్ జరుగుతుంది. కూబింగ్‌కు వచ్చే

2 లో..

## గ్రామాల్లో పడకేసిన.. పాలన

నిధులు విడుదలలో జాప్యం



2 లో..

నిధుల లేమితో గ్రామాలుకొట్టుమిట్టాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి నిధులు ఆగష్టు వరకు ప్రతి నెలా మంజూరు చేస్తూ వచ్చింది. గత సెప్టెంబర్ నుండి విడుదల ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల కేంద్రం నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనా సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే చెల్లింపులు జరిగిపోవడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు విడుదల లేక సర్పంచ్‌లు ఆర్థికంగా చతికిలపడ్డారు. కొందరు అప్పులు చేసి పల్లె ప్రగతి పనులు చేపడుతుండగా ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు తప్ప మిగతా ఆదాయం అంతంతమాత్రంగా ఉన్న పంచాయతీలలో సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవడంతో అధికార పార్టీ సర్పంచ్‌లు ఆగ్రహంతో ఉన్నా వారి ఆవేదనను మాత్రం బయటకు చెప్పడం లేదు. నిధులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు.

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

- పల్లె ప్రగతికి అవరోధం
- కుంటుపడుతున్న పల్లె పాలన
- నెలల తరబడి నిధులు రాక ఇబ్బందులు
- పల్లెల్లో పేరుకు పోయిన సమస్యలు
- చేసిన పనులకు విడుదల కాని డబ్బులు
- కొన్ని పంచాయతీల్లో జీతాలు చెల్లించలేని పరిస్థితి
- సర్పంచ్‌ల పరిస్థితి ప్రశ్నార్థకం



2లో...

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఉద్రిక్తత

-మిర్చి అమ్మకంలో రైతుకు, కమీషన్‌దారుకు నడుమ ఘర్షణ

-పరస్పర దాడులతో ఉద్రిక్తత

ప్రభాతవార్త, ఖమ్మం వ్యవసాయం : ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శనివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. మిర్చి అమ్మకం విషయంలో రైతుకు, కమీషన్‌దారుకు నడుమ చోటు చేసుకున్న ఘర్షణ దాడులకు దారి తీసింది. కమీషన్‌దారుపై రైతుల దాడిని నిరసిస్తూ



2లో...

## ఏసీబీ అధికారుల వలలో పంతులమ్మ

కాంట్రాక్టర్కు బిల్లులు చేసేందుకు లంచం అడిగిన వైనం

వలవేసి పట్టుకున్న అధికారులు

మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఓ ప్రధానోపాధ్యాయురాలు ఎఫ్ఏసీ తనకున్న హోదాను అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్ వద్ద కమీషన్ కోసం కక్కుర్తి పడి ఏసీబీకి చిక్కిన

16లో..

## మార్చి 6 వరకు పోలీస్ యాక్ట్ అమలు : పోలీసు కమిషనర్



# కుందేడు అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసులకు మావోయిస్టులకు అక్కడక్కడా ఎదురు కాల్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో కొన్ని సందర్భాలలో మావోయిస్టులు పై చెయ్యి సాధిస్తుండగా మరికొన్ని సందర్భాల్లో భద్రతా బలగాల దాకుడుకు మావోలు చనిపోతున్నారు. ఇలా నిత్యం దండకారణ్యంలో జరుగుతున్న అతర్యుద్ధంలో ఎందరో బలి అవుతున్నారు. గడిచిన నాలుగు రోజుల క్రితం ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దులోని చెక్‌పోస్టులపై మావోయిస్టులు మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక హెడ్‌కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్‌తో పాటు ఓ పౌరుడు సైతం హతమయ్యాడు. తాజాగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా జేగురుగొండ పోలీసే స్టేషన్ పరిధిలోని కుందేడు అటవీ ప్రాంతంలో శనివారం మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో మావోయిస్టులే లక్ష్యంగా కూంబింగ్ చేపట్టిన డీఆర్జీ బలగాలకు మావోలు తారసపడడంతో తిరుప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో ముందుగానే భద్రత బలగాల రాకను పసిగట్టిన మావోలు ఈ ప్రాంతంలో మాటు వేసి భద్రత బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. మావోయిస్టులకు దిగడంతో విధిగా డీఆర్జీ బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరు వర్గాల మధ్య కొద్దిసేపు పరస్పర కాల్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు డీఆర్జీ జవాన్లు మృతిచెందారు. మృతిచెందిన వారిలో అసిరామ్‌మెసింగ్‌నాగ్, అసిస్టెంట్ కానిస్టేబుల్ కుంజం జోగా వంజం భీమా అనే జవాన్లు మృతిచెందారు.

మావోయిస్టులు కాల్పులకు దిగటంతో భద్రత బలగాలు సమీపంలోని బేస్ క్యాంపు సమాచారం చేరవేశారు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన ఎదురుకాల్పులు ఘటన ప్రాంతానికి అదనపు బలగాలను తరలించి మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దీంతో జేరుగుగొండ పోలీసు స్టేషన్ పరిధిలో అటవీ ప్రాంత గ్రామాలలో ఆందోళన నెలకొంది. ఎటు నుండి ఏ ప్రమాదం వచ్చి పడుతుందో అన్న ఆందోళన అక్కడి ప్రజానీకానికి నెలకొంది. దండకారణ్యంలో చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో పోలీసులు సరిహద్దు ప్రాంతాలలో నిఘాను కట్టుదిట్టం చేశారు.

# అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

**-మావోయిస్టు ఆజాద్**



**చర్ల, ప్రభాతవార్త :**

ఖాయితీ లంబాడ సహ 11 బీసీ కులాలను, ఎస్టీ తెగలోకి కలిపే అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకునేంతవరకు పోరాడాలని ఇదొక రాజకీయ ఓటు బ్యాంకు ఎత్తుగడలో భాగం, ఆదివాసీ అస్తిత్వానికే ప్రమాదం పొంచి ఉందని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ స్వయం పాలన కోసం గిరిజన చట్టాలు ఉన్నాయని, 1996 పెసా చట్టం ప్రకారం సర్వాధికారాలు గ్రామసభలకే చెల్లుతాయి కాబట్టి ఆదివాసీల శ్రేయోభిలాషి దివంగత బీడీ శర్మ నా విధాన్ నా లోక్‌సభ సబ్‌సే ఉపర్ గ్రామ్‌సభ (అసెంబ్లీ కాదు .. పార్లమెంట్ కాదు .. అన్నింటికి మించి గ్రామసభ) మా ఊర్లో మా రాజ్యంగా అభివర్ణించాడు కావున ఆదివాసీ ప్రాంతాలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ, ఆదివాసేతరులకు కానీ, ఎలాంటి అధికారులు ఉండవన్నారు. అందువలన అటవీ ప్రాంతంలో ఏ పనులు చేయాలన్న పెసా చట్ట ప్రకారం గ్రామసభ ఆమోదం తీసుకోవాలన్నారు. కానీ ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సాకుతో అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందన్నారు. గనుల పేరుతో లక్షలాది మంది ఆదివాసీలను నిర్వాసితులను చేస్తూ వారి భూములను, అడవులను అటవీ సంపదను, ఖనిజ సంపదను అప్పనంగా దేశ, విదేశీ కార్పొరేటర్‌లకు దోచి పెడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్ శాసనసభలో మరో అడుగు ముందుకేసి పెసా గ్రామసభ అనుమతి తీసుకోకుండానే రాజ్యాంగంలో 5వ షెడ్యూల్‌ను ఉల్లంఘిస్తూ ఖయితీ, లంబాడా, వాల్మీకి బోయ, బేదర, కిరాతక, నిషాది, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్ళు, బాగ్ మధురాలు, చమర్ మదురాలు మొదలగు 11 బీసీ కులాలను ఎస్టీ తెగలో కలపాలని తీర్మానం చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఈ తీర్మానం మూలంగా కేసీఆర్‌కు 11 కులాల ఓటు బ్యాంకు పెరుగుతుందని, మరో వక్క ఆదివాసీలు వీరి మధ్య వైరుధ్యం పెడుతుందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, వైద్య, ఉపాధి రంగాలలో ఆదివాసీలు ఇంకా వెనుక పడే ఉన్నారని అన్నారు. అసెంబ్లీలో కేసీఆర్ చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా మిలిటెండ్ పోరాటాలు సాగించాలని ఆదివాసీలకు మావోయిస్టు నేత ఆజాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.

# ఏసీబీ అధికారుల వలలో పంతులమ్మ

(మొదటి పేజీ తరువాయి..)

వైనం ఇది. శనివారం మధిర పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద నూతనంగా రూ. 24 లక్షల 82 వేలతో అదనపు గదుల నిర్మాణం అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఫాతిమా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మాతంగి శ్రీలత సంయుక్తంగా పట్టణానికి చెందిన మునుగోటి వెంకటేశ్వరరావుకు నామినేటెడ్ పద్ధతి కింద పనులను అప్పగించారు. పనులు ప్రారంభించిన తొలి రోజు నుండే కాంట్రాక్టర్ నుండి కమిషన్ మొత్తం రూ. 50 వేలు డిమాండ్ చేయడం, దీనికి కాంట్రాక్టర్ పనులు పూర్తయ్యాక చెల్లిస్తానని చెప్పడం జరిగినట్లు సమాచారం. అయితే సదరు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు నిర్మాణ పనులను 95శాతం పైగా పూర్తి చేసినప్పటికి బిల్లుల చెల్లింపులో కమిషన్ ఇవ్వలేదన్న కారణంతో తాత్సారం చేస్తూ పనులు పూర్తిచేసే క్రమంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా ఆర్థికంగా క్షోభకు గురిచేసిందని కాంట్రాక్టర్ మునుగోటి తెలిపాడు. ఈ క్రమంలో తాను చేసిన పనులకు సంబంధించి బిల్లుల్లో రావలసిన బిల్లులో భాగంగా రూ.783,000 మంజురైన చెక్కును ఫిబ్రవరి మొదటి వారంలో ఇవ్వాల్సి ఉండగా 20 రోజులుగా తనను తిప్పించుకుంటూ చెక్కును మంజురు చేయలేదని, దీనికి కారణంగా తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతూ వస్తుందని మునుగోటి తెలిపారు. దీంతో విసిగివేసారిన తాను గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయించానని ఈ క్రమంలో శనివారం తాను ముందస్తుగా ఏసీబీ సూచించిన విధంగా 25 వేల రూపాయలను హెచ్ఎం ఎఫ్ ఎ సి మాతంగి శ్రీలతకు ఇవ్వగా, ఆమె తీసుకుని లెక్కించుకొని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే చెల్లించాలని కోరుతున్న సమయంలో అక్కడే కాపుకాసి ఉన్న ఏసీబీ ఏసీపి సూర్యనారాయణ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని పట్టుకున్నారాన్నారు. ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదుదారుడైన మునుగోటి వెంకటేశ్వర్లు తమకు నెల రోజుల క్రితం ఈ సంఘటనకు సంబంధించి హెచ్ ఎం కమిషన్ కోసం చెక్కులు జారీ చేయకపోవడం విషయమై ఫిర్యాదు చేయడం జరిగిందని ఏసిపి సూర్యనారాయణ తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు తమ నిబంధనలను అనుగుణంగా శనివారం హెచ్ఎం రూ.25 వేలు లంచంగా తీసుకుంటున్న సందర్భంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు, సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించి, నిందితురాలిని నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసిపి సూర్యనారాయణ తెలిపారు. కాగా పాఠశాలలో హెచ్ఎంగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీలత వ్యవహార శైలిపై సహచర ఉపాధ్యాయురాలులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేయడం గమనార్హం. ఇప్పటివరకు వివిధ శాఖల్లో అవినీతి తిమింగలాలను ఏసీబీ అదుపులోకి తీసుకోవడం జరుగుతున్న క్రమంలో విద్యాశాఖకు సంబంధించి ఓ ప్రధానోపాధ్యాయురాలు కాంట్రాక్టుదారుని వద్ద నుండి కమిషన్ రూపంలో లంచాన్ని ఆశించి అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కడం మధిర సబ్ డివిజన్లో చర్చనియాంశంగా మారింది. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు నిర్వహిస్తున్నామని పూర్తిస్థాయి వివరాలు విచారణ అనంతరం కోర్టుకు వెల్లడిస్తామని ఏసీబీ ఏసిపి సూర్యనారాయణ తెలిపారు.

# 27న సీపీఎం జిల్లా ప్లీనం

## హాజరుకానున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ఖమ్మం, ప్రభాతవార్త**

సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 27న ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌పి క్యాంపులోని మంచికంటి హాల్‌లో జరుగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, హోల్‌టైమర్స్, జిల్లా సెంటర్ శాఖ కార్యదర్శులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్లీనంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి సుదర్శన్‌రావు పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సీపీఎం వైఖరి, పార్టీ నిర్ణయాలపై ఈ సమావేశంలో తమ్మినేని వివరిస్తారని పేర్కొన్నారు.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

వ్యాపారులు మిర్చి కొనుగోళ్ళను నిలిపివేశారు. పోలీసుల జోక్యంతో చివరకు ఇరు వర్గాలు శాంతించాయి. ఖమ్మం రూరల్ మండలం తీర్దాలకు చెందిన ఇద్దరు రైతులు ఖమ్మం మార్కెట్‌లో మిర్చి అమ్మకానికి పెట్టారు. వారి వద్ద నుండి మరో వ్యాపారి మిర్చి కొనుగోలు చేయగా గతంలో సదరు రైతులకు అప్పు ఇచ్చి ఉన్న వద్దే వెంకటేశ్వర్లు అనే వ్యాపారి వారిని నిలదీశాడు. తన డబ్బులు తనకు ఇచ్చి వేరే వారికి పంటను అమ్ముకోవాలని పట్టుబట్టాడు. దీంతో ఇరు వర్గాల నడుమ చోటు చేసుకున్న ఘర్షణ దాడికి దారి తీసింది. ఇరువార్గాలు బాహా బాహికి దిగడంతో మార్కెట్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. కమీషన్‌దారిపై రైతుల దాడిని నిరసిస్తూ వ్యాపారులు మిర్చి కొనుగోళ్ళను నిలిపివేశారు. పరిస్థితి చేయిదాటే క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు, మార్కెట్ కమిటీ ఇరు వర్గాల నడుమ చర్చలు జరిపి శాంతింపజేశారు. రైతులు సదరు కమీషన్‌దారికి క్షమాపక్షలు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

# పడకేసిన పాలన

గ్రామపంచాయతీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి నిధులు ఆగస్టు వరకు ప్రతి నెల మంజూరు చేస్తూ వచ్చింది. గత సెప్టెంబర్ నుండి విడుదల ప్రక్రియ నిలిచిపోయింది. ఇటీవల కేంద్రం నుండి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనా సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే చెల్లింపులు జరిగిపోవడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు విడుదల లేక సర్పంచ్‌లు ఆర్థికంగా చతికిలపడ్డారు. కొందరు అప్పులు చేసి పల్లె ప్రగతి పనులు చేపడుతుండగా ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కొన్ని పంచాయితీల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు తప్ప మిగతా ఆదాయం అంతంతమాత్రంగా ఉన్న పంచాయితీలలో సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు కూడా రాకపోవడంతో అధికార పార్టీ సర్పంచ్‌లు ఆగ్రహంతో ఉన్నా వారి ఆవేదనను మాత్రం బయటకు చెప్పడం లేదు. నిధులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు.

### నిధుల కోసం తప్పని ఎదురుచూపులు....

గతంలో చెప్పినట్లుగానే ప్రతి నెలా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు నెలలుగా పట్టించుకోకపోవడంతో పాలకవర్గాలకు ఎదురుచూపులే మిగిలాయి. జనాభా ప్రాతిపదికన పల్లె ప్రగతి నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. కానీ ఇవి చేరడం లేదు.

### చెక్కులు ఇస్తున్నా పాస్ కావడం లేదు....

పెద్ద గ్రామపంచాయితీల్లో ఆస్తి పన్ను, ఇతర ఆదాయ మార్గాలతో నిధులు సమకూర్చుకోవడం ద్వారా కొంత ఇబ్బంది ఉండడం లేదు. జీతాలు, కరెంట్ బిల్లుల లాంటివి చెల్లిస్తున్నారు. కానీ ఎలాంటి ఆదాయ మార్గాలు లేని చిన్న గ్రామపంచాయతీలకే ఇబ్బందిగా మారాయి. దీంతో నిర్వహణ మరీ అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామపంచాయితీ ఖాతాల్లో నిధులు ఉన్నా లేనట్లుగానే మారింది. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సర్పంచ్‌లు చెక్కులు ఇస్తున్నారు. ట్రెజరీలో బిల్లులు పాస్ కావడం లేదు. దాదాపు ఐదారు నెలలుగా ఇదే తీరు కొనసాగుతుంది.

### అప్పులే దిక్కు....

పంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేసే నిధులు ముందుగా జిల్లా పంచాయితీ కార్యాలయానికి చేరేవి. అక్కడి నుండి జిల్లా ఖజానా శాఖకు బిల్లులు పంపేవారు. జిల్లా ఖజానా కార్యాలయం నుండి ఉప కోశాగారాలకు, అక్కడి నుండి గ్రామపంచాయితీ ఖాతాలకు నిధులు జమ చేసే పరిస్థితి ఉండేది. ఈ ప్రక్రియ పూర్తికి సమయం ఎక్కువగా పడుతుందని గుర్తించిన ప్రభుత్వం గత సంవత్సరం కిందట ఆ పద్దతిలో మార్పులు చేశారు. పంచాయితీరాజ్ కమీషన్ కార్యాలయం నుండి గ్రామపంచాయతీ ఖాతాలకు నిధులు సర్దుబాటు చేస్తున్నారు. ఆదాయ వనరులు లేని గ్రామపంచాయ తీలకు పల్లె ప్రగతి నిధులే దిక్కు. ట్రాక్టర్ కిస్తీలు, పారిశుధ్య సిబ్బంది వేతనాలు, వీధి దీపాలు, తాగు నీటి నిర్వహణకు ఈ నిధులను ఉపయోగి స్తున్నారు. నిధుల విడుదలలో జాప్యం జరుగుతుండడంతో అప్పులు చేయా ల్సిన పరిస్థితి నెలకొందని పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లకారం ట్యాంకుబండ్ విస్తరించిన రహదారులను పరిశీలన

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**



ఖమ్మం నగరంలోని లకారం ట్యాంకుబండ్, విస్తరించిన రహదారులు, గోళ్లపాడు ఆధునికీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యానవనాలను పరిశీలించడానికి వరంగల్ రీజినల్ పరిధిలోని పుర, నగరపాలక సంస్థల ప్రణాళిక విభాగం అధికారులు ఖమ్మం చేరుకొని ముందుగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పూనుకొల్లు నీరజని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలకు చెందిన పుర, నగరపాలక ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొననున్నారు.

## రూ.3కోట్ల 70 లక్షల విలువైన పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

# గ్రామాలలో ఎంపీలు, ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు

**సత్తుపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
నియోజకవర్గ పరిధిరలోని వేంసూరు మండలంలో పలు గ్రామాలలో రూ. 3 కోట్ల 70 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేయడానికి శనివారం వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టీటిసి సభ్యుడు, రాజ్య సభ సభ్యులు బండి పార్థ సారథిరెడ్డి మరియు పార్లమెంట్‌లో బిఆర్ఎస్ పార్టీ నేత, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు దిగువ తెలిపిన గ్రామాలలో ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న మేళ తాళాలతో గ్రామాలలో స్వాగతం పలికారు. ఈదిగువ తెలిపిన రాయుడుపాలెం , కల్లూరు గూడెం, ఒఎస్ బంజర్, అడసర్లపాడు, రామన్నపాలెం, బీరాపల్లి, మద్దులగూడెం, చౌడవరం గ్రామాలలో రూ. 2 కోట్ల 10 లక్షలతో 45 సీసీ రోడ్లు, రూ. 40 లక్షలతో వైఎస్ బంజర్, రాయుడుపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ బిల్డింగ్‌లకు మరియు అదర్లపాడు, రామన్నపాలెం,భీరాపల్లి గ్రామాలలో రూ. 1 కోటి తో నాలుగు



కమ్యూనిటీ భవనాలకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేయడానికి తొలిసారిగా వచ్చిన పై ఇద్దరు ఎంపిలతో కలిసి ఎమ్మెల్యే సండ్ర రావడంతో ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలు ,, అభిమానులు పెద్ద ఎత్తున మేళతాళాలతో మరియు పూలతో ఘన స్వాగతం పలికారు. చోడవరం గ్రామంలో ఐకేపీ మరియు డిఆర్‌డిఏ సంయుక్త సంయుక్త ఆధ్వర్యంలో శ్రీనిధి మహిళా సంఘాలచే ఏర్పాటు చేసినటువంటి రైతు ఉత్పత్తి దారుల కంపెని లిమిటెడ్‌ను ఎంపీలు నామా,, బండి పార్థసారథిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి ఎం. సుమలత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల వెంకట రెడ్డి, కంటె వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దొడ్డా శ్రీలక్ష్మీ, వెంకట కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి వేణుగోపాల్‌రెడ్డి, సిడిసి డైరెక్టర్ రపుచ్చకాయల శంకర్‌రెడ్డి, సోషల్ మీడియా నూనె హరిబాబు, మిరియాల ప్రసాద్, సాయిబాబు, కల్లూరు ఏసిపి బొజ్జా రామనుజం, సీఐ హనోక్, పీఆర్ ఏఇ వాసు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**తల్లాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో బిల్లుపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజం కృష్ణార్జునరావు, వేమ శ్రీను, మట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి

**పినపాక ప్రభాతవార్త:**
అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు మిలేట్స్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని సిడిపిఓ జయలక్ష్మి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పినపాక, కరకగూడెం, మణుగూరు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లతో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిధులుగా ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎంపీడీఓ పల్నాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ



అంగన్వాడీ కేంద్రాలకు మిలేట్స్ కలిగిన ప్యాకెట్లను అందించడం జరుగుతుంది అని అన్నారు. అంగన్వాడీకి హాజరయ్యే తల్లులకు, పిల్లలకు రోజు అందించే పౌష్టిక ఆహారంతో పాటు నూతనంగా అందించే పౌష్టిక ఆహారాన్ని వారంలో ప్రతి బుధవారం, శనివారం అందించాలని సూచించారు. అదేవిధంగా తల్లిబిడ్డలకు 50 గ్రాముల చొప్పున అందించాలని తెలియజేశారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో తల్లులకు పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించే కారయక్రమం తీసుకువచ్చింది అన్నారు. సరైన సమయంలో పౌష్టికాహారం అందించడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా కళాకారుడు సిద్దెల హుస్సేన్ అంగన్వాడీలపై ప్రత్యేక పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధికారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మోటూరు క్రాస్ రోడ్డు వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటూరు గ్రామానికి చెందిన షేక్ హబీబ్ (22) గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిసింది.



మృ తు డు అ వి వా వి ా తుడు వ్యవ సా య ం వ న ం ల తో పాటు కూలి ప నులు చేసు కుని ఇతనితోపాటు ఇతని కుటుంబం జీవనం సాగిస్తోంది. ఇతను మృత్యువాత గ్రామంలో విషాధాన్ని నింపింది. ప్రమాద సంఘటన తెలుసుకున్న మధిర రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై నరేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దురాలి మృతి

**పెనుబల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో వృద్దురాలు మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నూనె జానకమ్మ (65) మండాలపాడు సెంటర్ వద్ద రోడ్డు దాటుతుండగా సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వెళుతున్న స్కార్పియో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ జానకమ్మను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది.

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని వృద్ధుడు మృతి

**పెనుబల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



ఉరి వేసుకుని వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని కోంద్రుపాడు గ్రామానికి చెందిన రేగళ్ళ కృష్ణయ్య (63) గ్రామంలోని ఎన్ఎస్‌పి కాలువ ప్రక్కనగల చేపల చెరువులోని గ్రిడ్ టవర్ ఎక్కి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా కృష్ణయ్య మత్స్యశాఖ సొసైటీ సభ్యుడిగా ఉన్నారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు వియం. బంజర్ పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం నెలకు రూ. 25 వేలు వేతనం చెల్లించాలి

**తల్లాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
తెలంగాణ ఉద్యమంలో పోలీస్ దెబ్బలు తిని జైలు పాలైన ఉద్యమకారులకు ప్రభుత్వం నెలకు రూ. 25 వేలు వేతనం చెల్లించాలని మండల ఉద్యమ కారుల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తల్లాడలో జరిగిన సమావేశంలో శ్రీకాంతాచారి సాక్షిగా ఎంతో మంది తమ ప్రాణాలను ఉద్యమానికి అంకితం చేశారని ప్రభుత్వం తమకు నెలకు రూ. 25 వేలు చెల్లించేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని మోదుగు ఆశీర్వాదం, దిరిశాల వీరభద్రరావు, కోడూరి వీరకృష్ణ, నారపోగు ప్రసాద్, తేళ్ళపుట్ట వెంకట నారాయణ, మోదుగు రవి, రావుల గోపిగౌడ్, బోడా శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా నేడు దారా ప్రమాణ స్వీకారం

**తల్లాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా దారా శ్రీనివాసరావు ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 2010-11 ఆర్థిక సంవత్సరంలో లయన్స్ క్లబ్‌లో చార్టెట్ మెంబర్‌గా చేరి, 2011-12లో జాయింట్ సెక్రటరీగా క్రీస్తు జ్యోతి కళాశాలలో 105 మందిచే రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. 2018-19లో అప్పటి గవర్నర్ రఘుపతి నేతి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, 16 మంది ఉన్న సభ్యులను 57 మందికి పెంచడం కోసం కృషిచేశారు. 2019-20లో గవర్నర్ రాధాకృష్ణారావు చొరవతో జోన్ చైర్మన్‌గా ఎన్నికై విస్తృత కార్యక్రమాలు చేపట్టడంతో ఉత్తమ జోన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.ఈ ఆర్థిక సంవత్సరానికి జెఎఫ్. మోహన్‌రావు నాయకత్వంలో రీజియన్ చైర్మన్‌గా తనకు అవకాశం దక్కిందని తనను ఏ లక్ష్యం కోసం అయితే ఎంపిక చేశారో ఆ లక్ష్యం నెరవేరటం కోసం లయన్స్ క్లబ్ సభ్యులతో సమన్వయంగా పనిచేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని దారా అన్నారు.

## అదుపుతప్పి ఆటో ఫల్టీ: డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



ఆటో అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలంలో శ ని వా రం చోటుచేనుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కెప్టెన్ బంజరకు చెందిన చిన్నవల్లి ఆటో నడుపుతూ ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుంచి కెప్టెన్ బంజర వెళ్లుతుండగా ముచ్చర్ల కేసీఆర్ కాలనీ వద్ద ఆటో అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన అతనికి కామేపల్లి 108 ఈఎంటి బొల్లు లింగమూర్తి , ఫైలెట్ పోతనబోయిన సుధాకర్ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు.

# బిజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం





భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఈనెల 10వ తారీఖు నుండి ఈనెల 25వ తారీకు వరకు ప్రజా గోసా బిజెపి భరోసా రాష్ట్రములోని 11వేల శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను శనివారం నిర్వహించారు. శక్తి కేంద్ర ఇన్చార్జి అయిన నిడదవోలు నాగబాబు అధ్యక్షతన పట్టణములోని ఇండస్ట్రియల్ ఏరియాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది ముఖ్యఅతిధిగా మహబూబాబాద్ పార్లమెంటన కన్వీనర్ ముసుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 11 వేల శక్తి కేంద్రాల్లో మీటింగులు జరుపుకోవటం జరిగిందని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని జరుగుతున్న వైఫల్యాలను ప్రతి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ప్రజలకు వివరించడం జరిగిందని, ప్రతి కార్నర్‌లో ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, పట్టణములోని ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, కేసీఆర్ కుటుంబ పాలన వలన నిరుద్యోగ సమస్య ఏర్పడింది. ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసారని, ప్రతిసారి ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తూ వారి వారి చేతనే కోర్టులో కేసులు ఏపిచ్చి సమస్యలను జటిలం చేస్తున్నారు. డ్వాక్రా మహిళలకు ఎనికల ముందు వడ్డీలేని రుణాలను ఇస్తానని మోసం చేసారని, రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఉజ్వల గ్యాస కనెక్షన్‌ను మహిళలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్‌రావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుమండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, బీజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిలన, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్నం హరీష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదిర్శ పిసికేస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపలిల వెంకటేశ్వర్లు మండల కమిటీ ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, గద్దం శ్రీహరి, ఎస్‌ఎల్ఎన్ శర్మ, కిసాన మోర్చా మండల అధ్యక్షులు గుర్రముచ్చు జయరాజు, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, పాండురంగ చారి, గణేష్ చారి, బూత్ కమిటీ అధ్యక్షులు చెంగల ప్రసాద్, తీర్దాల నాగమణి, షేర్ శ్రీనివాస్, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్, బీజైవైఎం మండల నాయకులు గోపి, మణికంఠ, ఓ.సాయి, మహిళా మోర్చా నాయకులు ఝాన్సీ, సుశీల, రామాదేవి, నాగమణి పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై రేగా హామీ



భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపడతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు భరోసా ఇచ్చారు. భద్రాచలం జర్నలిస్టు జాయింట యాక్షన కమిటీ(జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం పినపాక నియోజకవర్గం కరకగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుని కలిసి జర్నలిస్టులకు స్థలాలకు సంబంధించిన సమస్యపై చర్చించి, వినతిపత్రం అందజేశారు. 09-11-2022న సీఎంఒ నుంచి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తీసుకొచ్చిన 143 సర్క్యులర్ అనుసరించి, కొత్తగూడెం 143 సర్వేలో జిల్లాలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాల ప్రక్రియను వేగవంతం చేసి, జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని మండల విలేకరులకు ఇళ్లస్థలాలు వచ్చేలా తమరు చర్యలు తీసుకోవా లని కోరారు. సానుకూలంగా స్పందించిన రేగా ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే ఈ విషయం మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జర్నలిస్టు జేఏసీ ప్రతినిధులు మొబగాపు ఆనంద్‌కుమార్, తోటమల్ల బాలయోగి, కర్రా అనిల్‌రెడ్డి, కటా సత్యం, పూనెం ప్రదీప్, డి.రవికుమార్, గండేబోయిన వెంకటేశ్వర్లు, సాయి సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయ్యాలి

చర్ల ప్రభాతవార్త: చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయ్యాలని సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో సర్వసభ్య సమావేశం జర్గింది. ఈ సమావేశం జరుగుతున్న సమయంలో ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చెయాయలని దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను ఉద్దేశించి ఆ పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. ప్రతీ ఏడాదిలో మునుపెన్నడూ లేని విధంగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అన్నారు. స్థానికంగా ఫైర్ స్టేషన్ లేకపోవడంతో 55 కిలోమీటర్ల దూరం అయిన భద్రాచలం నుండి ఫైర్ ఇంజనన వచ్చే సరికి అగ్నికి అహుతి అయిన ఇళ్లు మొత్తం బూడిద అవుతున్నాయి. దీంతో బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడుతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో దేవరపల్లి రాళ్లగూడెం విజయకాలని రైసుపేటలో సుబ్బంపేట లింగాపురం పాత చర్ల గన్నవరం కాలనీ ప్రాంతాలలో వరుస అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఈ అగ్ని ప్రమాదాల వలన రూ.లక్ష ఆస్తి నష్టం జరిగిందన్నారు. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ లేకపోవడమే ఈ నష్టానికి కారణం అన్నారు. అగ్ని ప్రమాదానికి గురైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఎంఎల పార్టీ చేపట్టిన దీక్షలకు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారని అన్నారు. శిబిరాన్ని సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న అధికారులు సందర్శించారు. అనంతరం ఫైర్ స్టేషన్ మంజూరు కొరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లంకా వెంకట్, పొలెం చుక్కయ్య, నాయకులు ఇర్ప బాబూరావు, మునిగెల శివ, చలాలన బాలు, చింత గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నూతన సువర్ణ ద్వాదశ దివ్యవాహన ప్రతిష్ట మహోత్సవం



భద్రాచలం, ప్రభాతవార్త : శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఎన్నారై వాసవి అసోసియేషన్ యూఎస్ఏ వారు రూ.65లక్షలతో తయారు చేయించిన 12 నూతన బంగారు ప్లేటెడ్ వాహనాలను స్వామి వారికి సమర్పించనున్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవం మార్చి 2,3వ తేదీలలో జరుగుతాయి. మార్చి 02వ తేదీన అనగా గురువారం అంకురార్పణ, మార్చి 03వ తేదీన అనగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి బంగారు వాహనాలపై శ్రీస్వామి వారు తిరువీధి సేవలో భక్తులకు స్వయంగా దర్శనమిస్తారు. ఈ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను శనివారం దేవస్థాన కార్యనిర్వాహ ణాధికారి ఎల్.రమాదేవీ ఆవిష్కరించారు. చేశారు. ఈ మహోత్సవాన్ని భక్తులు, గ్రామస్తులు కన్నులారా వీక్షించి శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, చారుగుళ్ళ శ్రీనివాస్, పాకాల దుర్గాప్రసాద్, ఎస్ఎన్‌వీ రామారావు, దోనపాటి వెంకటేశ్వరరావు, బండారు కృష్ణయ్య, యశోద రాంబాబు, ఎల్.వెంకటాచారి, జీ.వీ.వీ. సుదర్శన్‌రావు, ఈ.రంగారెడ్డి, బీ.వీ.రమణారెడ్డి, పండితులు రాము, రామస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.




## పర్ణశాలలో అభివృద్ధి పనులు పరిశీలించిన ఈవో రమాదేవీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయాన్ని భద్రాచలం ఈవో రమాదేవీ శనివారం సందర్శించి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ నెల 26 నుండి మార్చి 1వ తేదీ వరకు రాజగోపురం, విశ్రాంతి మండపం ఉప ఆలయాలకు శిఖర ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో అట్టి పనులను ఆమె పరిశీలించారు. దేవాలయంలోకి భక్తులకు అందుతున్న వివిధ సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వచ్చే శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా జరుపుటకు ఇప్పటి నుండి తగిన ప్రణాళికలు వేసుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం సబ్ స్టేషన్ వద్ద నిరసన



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం టిఎస్ఎన్‌పీడీసీఎల్ దుమ్ముగూడెం సెక్షన్ ఆఫీసు నందు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్‌పీఈఈ జేఏసీ నాయకుడు పలగాని రమేష్ మాట్లాడుతూ .. విద్యుత్ యాజమాన్యం పీఆర్‌సీ విషయంలో 2022 ఏప్రిల్ ఇవ్వాల్సిన ఇప్పటి వరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, వెంటనే పిఆర్సీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ వీ.రామ్మోహన్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ రాజేష్, సీఐటీయూ నాయకులు బండారు వెంకటేశ్వర్లు, 327 నాయకులు జీ.గోపిసాగర్, సిబ్బంది ఆర్.నర్సింహారావు, చంద్రశేఖర్, ఎస్కె నజీర్, జాషువా, సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి ఆర్లగూడెం బస్సు సర్వీసు పునః ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఏజెన్సీలోని ప్రజల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ డిపో నుండి భద్రాచలం వయా తునికి చెరువు, రామచంద్రునిపేట, చెరుపల్లి, మారాయిగూడెం, ఆర్లగూడెం మీదుగా లక్ష్మీనగరం వరకు టిఎస్ ఆర్టీసీ బస్సును ఈ నెల 27వ తేదీ అనగా సోమవారం నుండి పునఃప్రారంభిస్తున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు తెలిపారు.



శనివారం డిపో మేనేజర్ రామారావు ఆర్లగూడెం, లక్ష్మీనగరం రూట్‌ను పరిశీలించి అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 7 గంటలకు భద్రాచలం నుండి బస్సు ప్రారంభమై ఆర్లగూడెం మీదుగా లక్ష్మీనగరానికి 10 గంటలకు చేరుకుంటుందని, తిరిగి 10 గంటల నుండి లక్ష్మీనగరం, మారాయిగూడెం, చెరుపల్లి మీదుగా భద్రాచలం చేరుకుంటుందని, తిరిగి సాయంత్రం 5 గంటలకు భద్రాచలం నుండి రెండవ ట్రిప్ లక్ష్మీనగరం వెళ్తుందని ఆయన తెలిపారు. ఈ సదుపాయాన్ని ఏజెన్సీ గ్రామాలలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్టీసీ అధికారులకు సహకరించాలని ఆయన ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# మండలంలో లింగాల విస్తృత పర్యటన

*బోనకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

మండలంలోని చిరునోముల మల్లికంటి రామతులసి మరణించడంతో శనివారం వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నిమ్మతోట బాల బాలశౌరి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జయరాజు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. నిమ్మతోట జనార్ధన్ అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు. బీరెల్లి కృష్ణ తల్లి తులసమ్మ దశధినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. గార్లపాడు గ్రామాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను



గుడికందుల సావిత్రికి రూ. 60వేలు, చాగంటి గోపయ్యకు రూ. 25వేలు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన రూ. 85వేలు విలువ చేసి 2 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తూటికుంట్ల గ్రామంలో ఇటీవల మరణించినటువంటి దుంపల ప్రేమ్‌కుమార్



చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, వేమూరి ప్రసాదు, మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, ప్రజాప్రతినిరధులు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ. లక్ష రుణమాఫీ ఇవ్వాలి : ఏఐకెఎస్

*బోనకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

తెలంగాన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రూ. లక్ష వరకు బ్యాంకు రుణాలు మాఫీ చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు జక్కుల రామారావు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాన రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు బోనకల్ మండల రెవిన్యూ కార్యాలయం ముందు జరిగిన రైతుల ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రుణమాపీ చేయకపోవడం వల్ల బ్యాంకుల్లో వడ్డీలు పెరిగి, రైతులు తిరిగి రుణాలు లేక వ్యవసాయానికి పెట్టుబడులు ప్రైవేట్ అప్పులు దొరక్క తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రూ. లక్ష రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాదాబైనామా ద్వారా రైతులకు పట్టాలు ఇవ్వాలని అసైన్‌మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలని, గ్రామ గ్రామాన పంటలు దొచుకునేందుకు గోదాములు



ప్రభుత్వంమే నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ధరణిలో తప్పుడు తడక లను సరి చేయాలని, డొంకలు రహదారులు అక్రమణకు గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పంటలు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు రైతు భీమా పథకం ఇవ్వాలని ఆయన అధికారులుక విజ్ఞప్తి చేశారు. బోనకల్ మండలంలో మొక్కజొన్న పంటకు చివరిదాకా సాగర్ జలాలు ఇవ్వాలని ఆయన ఎన్ఎస్‌పి అధికారులను కోరారు. అనంతరం తహాశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు వెంగళం ఆనందరావు, జక్కుల నాగభూషణం, సాధనపల్లి అమర్నాథ్, వాళ్ళేబోయిన బ్రహ్మం, ఏ పవన్‌కుమార్, షేక్ మస్తాన్, షేక్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, టీచర్స్ మీటింగ్

*బోనకల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని తల్లిదండ్రులు, టీచర్స్ మీటింగ్‌లో శనివారం 10వ తరగతి విద్యార్థి షేక్ రిజ్వాన్ వాళ్ళ నాన్న షఫీ ఈ సంవత్సరం 10వ రతగతిలో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 5వేలు ఇస్తానని ప్రకటించారు. అదే విధంగా చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఉన్న చిన్న చన్ని ఇబ్బందులను అధిగమించటానికి తమ వంతు కృషి చేస్తామని మాట ఇచ్చారు. ప్రధానోపాద్యాయుడిగా నా ప్రసంగం, మన ఉపాధ్యాయుల ప్రసంగంలు



వారిని ప్రేరేపించే విధంగా ఉండటం వలన పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సదర్భంగా మీటింగ్‌ను విజయవంతం చేసిన ప్రతి ఉపాధ్యాయునికి ఎస్ఎంసీ చైర్ పర్సన్ కారాంగుల లక్ష్మణరావుకి,



గ్రామ సర్పంచ్ ఉమ్మినేని బాబుకి, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు గోవిందపురం ఎఫ్ఏసి జడ్పీహెచ్ఎస్ ఎస్ఎ లెక్కలు ప్రధానోపాధ్యాయులు పిల్లలమర్రి శివ నర్సింహారావు ధన్యవాదములు తెలిపారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

*మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

మధిర మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధిర తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహాశీల్దార్ కృష్ణ సాగరపు రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు, మధిర మండల పట్టణ వివిధ ప్రజా ప్రతినిధులతో కలిసి నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో కళ్యాణలక్ష్మీ పతకం ఒక పేద ఇంటి ఆడబిడ్డకు మేనమామలా రాష్ట్ర



ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్ట అమలు చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో అమలౌతున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అమలుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## లక్ష్యం ఎంచుకుని విద్యార్థులు కష్టపడి చదవాలి.

### మధిర జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్



*మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదవాలని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిడి ధీరజ్ కుమార్ అన్నారు పట్టణంలోని భరత్ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి, తల్లి దండ్రుల ఆకాంక్షలకనుగుణంగా ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని,తద్వారా ఉన్నతమైన విలువలతో సమాజానికి సేవ చేయాలని పేర్కొన్నారు. సమాజంలోని అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థనిలు మరియు మహిళలు జాగ్రత్త వహించాలని సూచించారు. కళాశాలలలో ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థినీ విద్యార్థులను హింసించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈ న్యాయ చైతన్య సదస్సులో న్యాయవాది చావలి రామరాజు, భరత్ కళాశాలల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి, లీగల్ సర్వీసెస్ జూనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం



*మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో బోడేపూడి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ప్రతినెల నాలుగో శనివారం నిర్వహించే ఈ శిబిరంలో భాగంగా శరత్ మాక్స్ విజన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అలాగే బీఫీ, షుగర్ వ్యాధులకు సంబంధించి రూ. 100లకే మందులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు భార్గవి మాట్లాడుతూ.... ప్రస్తుత నబీజీ పరిస్థితులలో ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామం ఆహార నియమాలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించవలసిన అవసరం గుర్తురెగాలని సూచించారు. సుమారు 400మందికి వైద్య సేవలను అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడెపూడి వైద్య శిబిరం ఖమ్మం సభ్యులు అబ్దుల్ సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, పట్టణ కార్యదర్శి పణింద్రకుమారి, పడుకంటి మురళి, రాధాకృష్ణ, సాంబయ్య, పాటిబండ్ల వెంకటరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.




# విద్యార్థుల బంగారు భవిత కోసం నెలకొకసారి పీటీఎంకు హాజరుకండి

చం(ద్రుగొండ, ఫి(బవరి 25 - (ప్రభాతవార్త:

మీ పిల్లల బంగారు భవిత కోసం నెలకొకసారి పీటీఎంకు హాజరుకావాలని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పటీఎం పిల్లల కోసం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని పాఠశాలల సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పిల్లల కోసం పీటీఎం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టును చేపట్టిందని, ఈ మూడు జిల్లాల్లో మన జిల్లా కూడా ఉందని, మన జిల్లా నుంచి 50 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండలంలోని చంద్రుగొండ, బెండాలపాడు, దామచర్ల పాఠశాలలను ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ హుస్సేన్, సుధాకర్, హెచ్ఎం ఉండేటి ఆనందకుమార్‌లు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డుపై దాడి - ఫిర్యాదు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:

సింగరేణి కారోనపరేట్ ఏరియా సీనియర్ సెక్యూరిటీ గార్డుగా ఇంటిలిజెన్స్‌లో పనిచేస్తున్న నర్సింగరావుపై దాడి చేసి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... బాధితుడు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో రెండవ షిఫ్టు డ్యూటీకి వెళ్లాడు. తన విధిలో భాగంగా రాత్రి సుమారు 10.50 గంటలకు మెయిన్ ఆస్పత్రిలో ఏమైనా రిపోర్ట్స్ ఉన్నాయా అనే విషయం తెలుసుకుందామని ఆస్పత్రి క్యాజువాలిటీకి వెళ్లాడు. అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్సులను కలిసి ఏమైనా రిపోర్ట్స్ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నాడు. అక్కడ తన సహోద్యోగి శ్రీనివాస్ సతీమణికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పి శ్రీనివాస్‌కు ధైర్యం చెప్పాడు. తిరిగి ఇంటికి వెళ్దామని 11.20 గంటలకు క్యాజువాలిటీ నుంచి బయటకు వచ్చాడు. బయటకు రాగానే తన మోటార్ వెహికిల్‌పై రామాంజనేయ కాలనీకి చెందిన బలగం వివేక్ కూర్చొని ఉన్నాడు. తాను అతని వద్దకు వెళ్లి తాను వెళ్లాలని, తన బండి దిగమని చెప్పడంతో పది నిమిషాలు ఆగలేవా అని సదరు వ్యక్తి చెప్పగా అతని పక్కనే కూర్చొన్న నాసర్ అనే వ్యక్తి వచ్చి దుర్భాషలాడుతూ తన ఎడమ చెంపపై కొట్టి నిన్ను చంపుతానని బెదిరించాడు. ఇది చూసిన సెక్యూరిటీ గార్డులను అడ్డుకున్నారు. వెంటనే బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

# నేడు మంగపేటలో పోమ్లా నాయక్ విగ్రహావిష్కరణ

సుజాతనగర్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:



మండలంలోని మంగపేట గ్రామంలో పోమ్లా నాయక్, బీబీ నాయక్‌ల విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం వారి కుమారులు గుగులోత్ ధర్మా, గుగులోత్ బీమారావు, గుగులోత్ బాబురావులు ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహావిష్కరణకు తెలంగాణకు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ చేయనున్నట్లు రాష్ట్ర, జిల్లా ప్రజా ప్రతినిధులను, పలు పార్టీల నేతలను ఆహ్వానించనున్నట్లు ఒక ప్రకటనలో వారు తెలిపారు.

# క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన పొంగులేటి

## - ప్రజలకు అండగా ఉండేందుకే క్యాంపు కార్యాలయాలు

చంద్రుగొండ, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు పక్కన శనివారం పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయాన్ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... క్యాంపు కార్యాలయాలను కార్యకర్తలకు అభిమానులకు అందరికీ శీనన్న వెన్నంటే ఉన్నారంటూ ప్రతీ నియోజకవర్గాల్లో ప్రతీ మండలాల్లో క్యాంపు కార్యాలయాలు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఇల్లెందుతో పాటు మరో క్యాంపు కార్యాలయం శనివారం చంద్రుగొండలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇక తెలంగాణ రాష్ట్ర పరిస్థితికి వస్తే తెలంగాణ వస్తే మన బతుకులు మారతాయని బంగారు తెలంగాణ అయిపోతాదని, అనేక మంది ఎందరో మేధావులు యోధులు పోరాటాలు చేసి ఆత్మ బలిదానాలు మీద తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినవని చెప్తున్నా కాంగ్రెస్ పార్టీని కాదని తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి తమవంతు పాత్ర పోషించామని, బీజేపీ పార్టీని కాదని తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్‌ని మొట్టమొదట సీఎంగా చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. అదే విధంగా రెండోసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన సంగతి తెలిసిందేనని, కానీ తెలంగాణ బిడ్డలు ఏదైతే కలలు కన్నారో తెలంగాణలో ఉన్న రైతన్నలు ఏవైతే కలలు కన్నారో యువత ఏదైతే కలలు కన్నారో తెలంగాణ గిరిజనులు, గిరిజనేతరులు ఏదైతే కలలు కన్నారో తెలంగాణలో ఉన్న నిరుపేదలు అంటే ఇల్లు లేక ఆఖరికి చిన్న గుడిసె కూడా లేక ఉన్న నిరుపేదలు ఏదైతే కలలు కన్నారో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు ఏదైతే కలలు కన్నారో అన్ని సెక్టార్లలో అన్ని వర్గాల్లో అన్ని కులాల్లో అన్ని ప్రాంతాల్లో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఎందుకు సాధించుకున్నామా కనీసం గొప్పలు చెప్పుకోవడమే తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమిటని ఈనాడు తెలంగాణ బిడ్డలనుకునేది నగ్న సత్యం అన్నారు. అనేక మంది అనేక రకాలుగా చెప్తున్నారు అయ్యా నిన్నటి వరకు మీరు కేసీఆర్ గారిని కేటీఆర్ గారిని పొడిగారని, ఈ మధ్యనే మీరు చెడ్డవారు అయినారని, మీరు ఏ మనిషిని పొగిడినా ఏ మనిషిని పొగడాల్సి వచ్చినా ఈ మనిషి ఇది చేస్తాడని నమ్మకం విశ్వాసంతో నమ్ముతాం నిజంగా నాకు పదవే కావాల్సి వస్తే నేను నిజంగాఓ ప్రజాప్రతినిధిని కావాలని అనుకుంటే ప్రజలతో నాకు పని లేదని పదవే కావాలి అనుకుంటే ఆనాడు 2018లో పార్లమెంట్ టికెట్ ఇవ్వని నాడే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు వేలు లక్షలాది మంది శీనన్న గుంను తల్లి నీవు ఏ పార్టీలోకి వెళ్లినా చివరికి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసినా పార్లమెంట్ సభ్యుడిగా గెలిపిస్తాము అన్న నువ్వు ఉద్ధరించేది తెలంగాణనే బాగుపర్చేది అభివృద్ధి చేసేది కేసీఆర్ అన్న మాటలు నమ్మి నేను కూడా ఆరోజు అన్న మాటలు వాస్తవం కానీ సాధించింది ఏమిటి ఒరిగిందేమిటి చివరికి తెలంగాణ బిడ్డలకి లబినద చేరిందేంటి అని ఒక్కసారి మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలని అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఇక రైతులకు వస్తే 24 గంటలు కరెంట్ వస్తుందా లేదా అన్న సంగతి చూస్తూనే ఉన్నామన్నారు. ఇక పోడు భూముల పట్టాలకు వస్తే 2018లో సార్వత్రిక ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఎక్కడ బహిరంగ సభల్లోనూ పోడు భూములకు పట్టాలు ఇస్తానన్న మాట అన్నది మీరే అన్నారు. ఇప్పటి వరకు కాలయాపన చేస్తూ ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వ విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఎంపీపీ బానోత్ పార్వతి, బొజ్జ నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడినడ, సారేపల్లి శేఖర్, గానుగపాడు సొసైటీ చైర్మన్ చంద్రారావు, వైస్ ఎంపీపీ నరుకుల సత్యనారాయణ, ప్రసాద్, రాందాస్, శీనన్న అభిమానులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న మండల అభివృద్ధి అధికారి..

## - జెడ్పీటీసీ వసంతక్కను అగౌరవ పరుస్తున్న వైనం
## - ప్రత్యేక ఛాంబర్ కోసం ఎన్నిసార్లు చెప్పినా బేఖాతరు
## - మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ నిరసన

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:



ప్రజా ప్రతినిధులంటే అధికారులకు అంత చులకన భావమేంటో కానీ... అసలు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు కొమ్ముకాస్తు ఇతర పార్టీ ప్రజా ప్రతినిధుల మాటలను లెక్క చేయడం లేదంటూ లక్ష్మీదేవిపల్లి మండల అభివృద్ధి అధికారి తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ వేరే పార్టీ జెడ్పీటీసీని లెక్కచేయడం లేదంటూ శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో బయటపడింది. తనకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేయించాలని గత మూడు నెలల క్రితం జరిగిన సమావేశంలో నిరసన తెలిపినప్పుడు ఎంపీడీవో, ఇతర ప్రజా ప్రతినిధులు సముదాయించి ఖచ్చితంగా ఏర్పాటు చేయిస్తామని చెప్పి ఆ మాటను మర్చిపోయారు. అయితే శనివారం జరిగిన సమావేశంలో ఇదేంటని ప్రశ్నిస్తే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు తనను సముదాయించేందుకు ప్రయత్నించడం, ఒక జెడ్పీటీసీ మాటను కూడా లెక్కచేయడం లేదంటూ సదరు ఎంపీడీవో అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

ప్రజాస్వామ్యతంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ రాజ్యాంగం కల్పించిన హక్కులను కలిగి ఉన్న స్థానిక లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ వసంతక్కకు గడిచిన నాలుగు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశలో తనకు మండల పరిషత్ కార్యాలయంలో ఒక ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేయలేదు. నాలుగు సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న జిల్లా అధికారులు స్పందించి మండల అధికారులకు చెప్పినా నేటికీ ప్రత్యేక ఛాంబర్ కేటాయించకపోవడంతో అధికారుల పనితీరు ఏ వరనగ ప్రయోజనాలకు కాపాడుతున్నాయో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తోటి ప్రజా ప్రతినిధులు , సర్పంచ్‌లు తమ సొంత ఖర్చులతో మేమే జెడ్పీటీసీకి ప్రత్యేక ఛాంబర్ కట్టిసానతమని చెప్పారు. ఇటువంటి సంఘటనలు చూసినా అధికారులు కనువిప్పు కలగాల్సి ఉంది. అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ఏం చేయకుండా ఉండిపోతున్నారు. ఇటువంటి అహంకార పూరితంగా వ్యవహరిస్తున్న విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని, ఇటువంటి విధానాలను ఎండగట్టేందుకు సిద్ధమవ్వాలని వసంతక్క పిలుపునిచ్చారు. చట్టసభల్లో శాసనాలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎన్నికలను ప్రజా ఆమోదితంతో గెలుపొందినా ఏమి ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మందబలంతో గుడ్డిగా ప్రజా సమస్యలను తొక్కిపట్టి స్వార్థ ప్రయోజనాల కోసం వారికి అనుకూలంగా అధికారులను మలుచుకొని ప్రజలను మోసపుచ్చుతున్న విధానాలను నేడు లక్ష్మీదేవిపల్లి సర్వసభ్య సమావేశంలో బట్టబయలైందని, ఇటువంటి విధానాలను ప్రజలు అర్థం చేసుకుంటారని కోరుతూ నిజమైన పరిపాలన దక్షులకు మాత్రమే అవకాశం ఇచ్చే విధంగా ప్రజలు ఉండాలని వసంతక్క మండల ప్రజలకు మరోమారు పిలుపునిచ్చారు. మండల అధికారుల పని విధానాన్ని ఎండగట్టారు. ఒక్కొక్క ప్రజా ప్రతినిధికి ఒక తీరుగా గౌరవం ఇవ్వడం చూస్తుంటే మహిళా ప్రజా ప్రతినిధులపై ఈ ప్రభుత్వానికి అధికారులకు ఏ పాటి గౌరవం ఉందో నాకు జరిగిన అనుభవం ద్వారా అర్థమవుతుందని, ఇటువంటి విధానం ద్వారా ప్రజలకు ఏమి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకునేటప్పుడు నీతిమంతులైన నికార్సైన ప్రజా ప్రతినిదులను ఎన్నుకోవాల్సి ఉంటుందని, అప్పుడే ప్రజలు అనుకున్న విధంగా పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. అవినీతి పరులు అక్రమదారులు ఉంటే ప్రజలకు మేలు జరగదని తన అనుభవంతో చెప్తున్నట్లు వివరించారు.

### - జెడ్పీటీసీ వసంతక్కను అగౌరవ పరుస్తున్న వైనం...

తనకు అవమానం పరుస్తున్నారని, ఎన్నిసార్లు చెప్పినా ప్రత్యేక ఛాంబర్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదంటూ ఎంపీడీవో తీరును జెడ్పీటీసీ వసంతక్క ఎండగట్టారు. అయితే సర్వసభ్య సమావేశంలో ఆమె నిరసన తెలిపి మాట్లాడుతున్న సమయంలో సదరు ఎంపీడీవో కూర్చొని సమాధానం ఇవ్వడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. జెడ్పీటీసీ వసంతక్క లేచి మాట్లాడుతున్నాకానీ సదరు ఎంపీడీవో మాత్రం దర్జాగా తన కుర్చీలో కూర్చొనే సమాధానం ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అంటే ప్రజా ప్రతినిదులంటే అధికారులకు లెక్క లేదా... ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవం ఇవ్వడం లేదంటూ ఎంపీడీవో తీరుపై మండిపడుతున్నారు.

# మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరం

<u>కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:</u>

మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని, పేదరికం, ఆర్థిక అవసరాల కోసం ఉపాధి కల్పిస్తామని, మహిళలను, పిల్లలను బలవంతపు వెట్టిచాకిరి, లైంగిక దోపిడి, బానిసత్వం వాటిలోకి దింపి వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తున్నారని అలాంటి వారికి చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని న్యాయమూర్తి తెలిపారు. శనివారం పాత కొత్తగూడెంలో ఉన్న గౌతమ్‌నగర్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదనపు




సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ ప్రసంగిస్తూ... ఆర్థిక అవసరాల కోసం కొంతమంది మహిళలు సెక్స్ వర్కర్స్‌గా మారుతున్నారని అలాంటి వారికి పునరావాసం కల్పించి వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. హిజ్రాలు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని, వారికున్నటువంటి హక్కుల ప్రకారం వారికి పునరావాసం, స్వయం ఉపాధి, పెన్షన్, ప్రభుత్వ పథకాల్లో వారికి సమాన అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నుంచి చీఫ్ పురుషోత్తంరావు, డిప్యూటీ నిరంజన్‌రావు, నాగస్రవంతి, జ్యోతి విశ్వకర్మ, రమేష్ కుమార్ మక్కడ్ కాసాని రమేష్, మెందు రాజమల్లు, రాజేంద్రప్రసాద్, పీఎల్‌వీ రాజమణి, సుభశ్రీలు పాల్గొన్నారు.

## నేడు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**- ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి**

**- సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్**

<u>పాల్వంచ, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:</u>



డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాల్వంచలోని కేటీపీఎస్ క్యాంప స్‌లో ఉన్న డీఏవీ స్కూల్ ఆవ రణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ కోరారు. కేటీపీఎస్ ఉద్యోగులకు, ఆర్టీజన్లు, ఇంజనీర్లు, పత్రికా విలే ఖరుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఉచిత కన్సల్టేషన్, ఉచిత మందుల పంపిణీ, ఉచిత వైద్య నిర్ధారణ పరీక్షలు, ఉచిత శస్త్ర చికిత్సలు ఉంటాయని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 9000037676, 9000086767, 9000074646, 9504006999 నంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఘనంగా జీవ ధ్వజస్థంభ, విగ్రహ ప్రతిష్ఠ

<u>అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త</u>



మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో శనివారం ఘనంగా జీవ ధ్వజస్థంభం, శ్రీ సీతారాములవిగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రిపువ్వాడ అజయ్ కుమార్, అశ్వారావుపేట శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాటా ్లడుతూ ప్రతిష్ఠా కార్యక్రమాలలో పాల్గొనటం సంతోషంగా ఉందని, ఈ జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం ఉండటం, ఇదే ప్రాంతం నుండి సీతారామా ప్రాజెక్టు ద్వారారైతులకు నీళ్ళందించటంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి మరువ లేనిదన్నారు. ఈ కార్యక్రమాలలో డిసిసిబిచైర్మన్ కూరాకుల నాగభూషణం, గ్రంధాలయ చైర్మన్ దిండిగల్ రాజేందర్, కొత్తగూడెం జిల్లాపరిషత్ వైస్ చైర్మన్‌కంచర్ల చంద్రశేఖర్, బి.ఆర్.యస్ మండల అద్యక్షులు బోయినపల్లి సుధాకర్, జడ్పీటిసి లాలమ్మ, స్థానిక నాయకులు చెరుకూరి రవి, రామకృష్ణ, అప్పారావు, శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు,

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఏరియా జీఎం

<u>కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:</u>



రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో గుడిపుడి అభిలాష్ జ్ఞాపకార్ధంగా ఏర్పాటు చేసిన అభిలాలష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా పాల్వంచ, రుద్రంపూర్ క్రికెట్ టీమ్స్ మధ్య జరుగుతున్నటువంటి క్రికెట్ మ్యాచ్‌ను ఏరియా జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఎస్ఎస్‌వో రమణారెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను నమ్ముకున్న వారే నాకు ముఖ్యం

**- పొంగులేటి**

<u>అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త</u>



పదవులు వున్నా లేకున్నా నన్ను నమ్ముకున్న వారిని ఆదరించటమే నాకు ముఖ్యమని మాజీ పార్లమెంటు సభ్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు, శనివారం మండల కేంద్రంలో పొంగులేటి క్యాంపు కార్యాలయాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజలతోనే ఉంటానని, తనను నమ్ముకున్న వారి సమస్యల పరిష్కారానికి ఇదోక వేదిక అన్నారు. ఈ కార్యలయం ఎన్నికల కోసం కాదని, 2018 సార్వత్రిక ఎన్నికల లగాయతు పదవులు లేకపోయినా ప్రజల మద్యే ఉంటూ నన్ను నమ్ముకున్న వారికష్ట, సుఖాలలో పాలు పంచుకుంటూ నేనున్నాని ధైర్యం చెపుతున్నాని గుర్తు చేశారు, ఇప్పటికే మూడు నియోజకవర్గాలలోని మండల కేంద్రాలలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేశామని, రాబోవు రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోనిఅన్ని నియోజక వర్గాల మండల కేంద్రాలలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. పదవులు రావాలి అని భగవంతుడు రాసి ఉంటే అవే వస్తాయని, అందుకు సూత్రదారులు, పాత్రదారులు మీరేనన్న సంగతి తెలియంది కాదన్నారు, ఏ కష్టమొచ్చినా, ఏ బాధ వచ్చినా శీనన్నా అని పిలవగానేమీ కష్టాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, పొంగులేటి వెంట జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ డిసిసిబిఅధ్యక్షుడు మువ్వా విజయబాబు, జారే ఆదినారాయణ, తుళ్ళూరు బ్రహ్మయ్య, బొజ్యానాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సర్ప ంచ్ బోడా పద్మ, పర్సా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, అభిమానులు పాల్గొన్నారు,




## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

<u>పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:</u>



మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ప్రవేశాల కోసం శనివారం ఎంపికలు నిర్వహించారు. ఐటీడీఏ భద్రాచలం టీడబ్ల్యూడీడీ రమాదేవి పాల్గొని ఎంపికలను ప్రారంభించారు. ప్రతిభ కలిగిన గిరిజన విద్యార్థులకు మంచి అవకావమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు ట్రాక్ సూట్, బట్టలు స్పెషల్ మెనూ అన్ని రకాల వసతులు ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎంపికలను క్రీడల అధికారి వీరా నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఎంపికల కోసం బ్యాటరీ టెస్టు 9 అంశాలపై నిర్వహించడం జరుగుతుందని, ఈ బానయటరీ టెస్టులో మెరిట్ వచ్చిన వారికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాల్వంచలో 40 మంది బాలురు, కాచనపల్లి గుండాల మండలంలో 40 మంది బాలికలు, 10 మంది వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి హైదరాబాద్‌లో ప్రవేశం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చందు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, శ్రీనగేష్, మోతిలాల్, హరికృష్ణ, కృష్ణవేణి, రాంబాబు, నాగరాజు, వీరన్న, ప్రసన్న కుమార్‌లు పాల్గొన్నారు.



## పాల్వంచ సీహెచ్‌సీలో స్వచ్ఛభారత్

<u>పాల్వంచ, ఫిబ్రవరి 25 - ప్రభాతవార్త:</u>



పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు, సిబ్బంది, వర్తక సంఘం, వాసవి, వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ గురించి ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమంలో గవర్నమెంట్ ఆస్పత్రిలో మొక్కలు నాటడం జరిగింది. పరిసరాలు మంచిగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని ఆస్పత్రికి వచ్చే బాధ తప్పుతుందని నినాదాలు చేశారు పాల్వంచ పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ దొర, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, డాక్టర్ సురేష్ ఫాడ్య, డాక్టర్ పెండ్యాల అనూష, ఆస్పత్రి సిబ్బంది, వాసవీ, వనిత క్లబ్ భాధ్యులు, జులూరి మల్లేష్, మణి, ఆరెంజ్ శ్రీనివాస్, ఉమాశంకర్, పెండ్యాల రోజాలక్ష్మీ, దారా నరసింహారావు, కొప్పరపు వీరబాబు, ఉప్పల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాలనీ పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

<u>యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.</u>

యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ ఆలయంలో పద్మశాలి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఫైవ్ మెన్ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఎన్నుకోవడం జరిగింది. శనివారం హనుమాన్ దేవాలయంలో జరిగిన కార్య క్రమంలో కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షునిగా గుండేటి ప్రభా కర్, ప్రధాన కార్యదర్శి దేవునిపల్లి చక్రపాణి, మహిళా అధ్యక్షురాలుగా భీమనాథుని విజయ, కనుకుంట్ల మల్లీశ్వరీలను ఏకగ్రీవంగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.

# మాటలు చెప్పడం కాదు చేతలతో చేసి చూపిస్తున్నాం

**- సీఎం కేసీఆర్ సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.220 కోట్లు**

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:** మాటలు చెప్పడం కాదు... చేతలతో అభివృద్ధిని చేసి చూపిస్తున్నానని, గాలిలో ఎమ్మెల్యే అయిన వాడిని కానని, ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగిన వాడినని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6, 27 వార్డుల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.220 కోట్లను మంజూరు చేయించానని అన్నారు. ఇందులో భాగంగా ప్రగతి మైదాన్‌లో బాస్కెట్‌బాల్ కోర్టు, రాజీవ్ పార్కులో మినీ ఫుట్‌బాల్ కోర్టులను, రామవరంలో నిర్మించిన వనమా పార్కులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు, సింగరేణి జీఎం జక్కం రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కమిషనర్ రఘు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, రుక్మాందర్ బండారి, పల్లపు లక్ష్మణ్, మునిగడప పద్మ, ఎంపీటీసీ రుక్మిణి, బీఆర్ఎస్ నాయకులు రజాక్, కాసుల వెంకట్, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, మసూద్, కూరపాటి సుధాకర్, మాదా శ్రీరాములు, క్లాసిక్ దుర్గా, పూర్ణ, గౌస్, బాలాజీ నాయక్, సురేందర్, దొమ్మేటి నాగేశ్వరరావు, మజీద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ప్లీనరీలో పాల్గొన్న ఎడవల్లి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరుగుతున్న ఏఐసీసీ 85వ ప్లీనరీ సెషన్స్ రెండవ రోజు సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, నూకల రంగారావులు ఉన్నారు.

# గుక్కెడు నీటి కోసం గూడెం ప్రజలు అగచాట్లు

**- జలదీక్ష నిరసనలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు గుక్కెడు నీటి కోసం అగచాట్లు పడుతుంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. శనివారం బస్టాండ్ సమీపంలో పట్టణంలోని చిల్డ్రన్‌నసే పార్కు ఎదురుగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యపై కిన్నెరసాని జలదీక్ష పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలకులు నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని, స్థానిక ఎమ్మెల్యే కిన్నెరసాని నీటి సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి రూ.130 కోట్ల నిధులు మంజూరు అవుతు న్నాయని ప్రకటించారని గుర్తు చేశారు. నెలలు గడుస్తున్నా నేటికీ రూపాయి కూడా మంజూరు కాలేదని, ఎమ్మెల్యే ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం మాని చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. శీతాకాలంలోనే ఇంతటి దయనీయ పరిస్థితి తలెత్తేనత ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని, అవసరమైతే కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీ కార్యాల యాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇంచార్జి గందం మల్లికార్జున్ రావు, సాయి, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కోలా మల్లికా, కోళ్లపుడి ప్రవీణ్ కుమార్, కేతిని కుమారి, మాలోత్ భానుమతి తదితరులు పాల్గొ న్నారు. ఈ దీక్షలకు టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, లాల్‌సింగ్ నాయక్, రాజేష్ నాయక్, రమేష్ నాయక్, నవతన్, కురిమిళ్ల శంకర్, గుండపనేని సతీష్, మూతి రామకృష్ణ, చిలకబత్తిని వీరయ్యలు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.

# మైనార్టీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలి



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ నూతన పాలక మండలిని నియమించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. గతంలో నియమించబడిన మైనార్టీ కమిషన్ పదవీ కాలం ముగిసి రెండేళ్లు గడిచిన నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలక మండలి నియామకం చేపట్టలేదని అన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ వర్గాలకు చెందిన అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవట్లేదని, దీని కారణంగా తమ సమస్యలు ఎవరికీ ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో మైనార్టీలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, మైనార్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు పాలక మండలి సభ్యుల నియామకం వెంటనే చేపట్టాలని సూచించారు.

## కేసీఆర్ ప్రభుత్వ

# వైఖరిని వ్యతిరేకించండి

**: చంద్ర అరుణ**



**జూలూరుపాడు, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:** డ్వాక్రా మహిళలకు మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాలని, ఈ నెల 27వ తేదీన డ్వాక్రా గ్రూప్ సమస్యలపై ఛలో కలెక్టర్‌ను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో కంగల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగనగర నుంచి డ్వాక్రా మహిళలకు వడ్డీనడ మాఫీ బకాయి రూ.4500 కోట్లు బకాయి ఉందని, తెలంగాణ రాష్ట్రంలో అభయహస్తం పథకం కింద తమ వాటాగా 20 లక్షల మందికి పైగా మహిళలు డిపాజిట్ చేశారని కానీ నేటి వరకు అభయహస్తం పథకాన్ని అమలు చేయడం లేదనిగతంలో డ్వాక్రా సభ్యులకు వర్తింపజేసే ఇన్సూరెన్స్ స్కీములు కూడా అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మలకం సుశీల, ఎట్టి సత్యవతి, కంగాల వెంకటమ్మ, ధనలక్ష్మి, లింగాల లక్ష్మి, ఇర్పా పుష్ప, బానోత్ సుజాత, వెంకటమ్మ, భానోత్ ధర్మా తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆరోగ్య సదస్సును

# విజయవంతం చేయండి

**- ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు జయరాజు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం సంక్షోభంలో పడిందని, చేతులారా కొనితెచ్చుకునే జబ్బులు కొన్ని అయితే, సామాజిక ఆర్థిక పరిస్థితుల వల్ల మరిన్ని వ్యాధులు వెంటాడుతున్నాయని, ప్రముఖ ప్రజాకవి, గాయకుడు, ప్రకృతికవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ జయరాజు తెలిపారు. నేడు కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య సదస్సును విజయవంతం చేయాలని ఆయన విడుదల చేసిన ప్రెస్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సరైన ఆరోగ్యం అందించాలని బలమైన కాంక్షతో నేడు కొత్తగూడెంలో, ఆరోగ్య సదస్సును సింగరేణి ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. దీన్ని స్థానికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాలనీ భక్తజన మండలి భక్తులకు దక్కిన భాగ్యం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** భద్రాచలంలో జరుగుతున్న శ్రీరాముల వారి కల్యాణానికి కోటి తలంబ్రాల వడ్లు వలచే భాగ్యం యైటింక్లయిన్‌కాలనీ భక్త జన మండలి భక్తులకు దక్కింది. శ్రీరామ చంద్రమూర్తికి పరమ భక్తుడైన రామదాసు వంశానికి చెందిన రామదాసు తిరుపతి, రాములోరి కల్యాణానికి కోటి తలంబ్రాల వడ్లను ఆర్తి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు భీమనాథుని విజయ చంద్రశేఖర్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో ఉమా, విజయ, లలిత, స్వప్న, కళ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత గ్రూప్స్ కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన

# మాలమహానాడు నాయకులు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 25 – ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో దళిత విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న గ్రూప్స్ ఫ్రీ కోచింగ్ క్యాంపును భోజన విరామ సమయంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ సందర్శించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా దళితులకు ఉచిత కోచింగ్ అని గొప్పలు చెప్పుకుంటూ మారుమూల గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి కోచింగ్ తీసుకునే వారికి రోజు వచ్చి పోవాలంటే నిరుపేద దళితులకు అది ఎలా సాధ్యమని, వారికి కనీసం టీ, భోజనాలు కూడా ఏర్పాటు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందువల్ల ఇక్కడ కోచింగ్ తీసుకునేవారి సంఖ్య కూడా చాలా తక్కువగా ఉందని అన్నారు. వెంటనే మారుమూల గ్రామాల నుంచి వచ్చే వారికి జిల్లా కేంద్రంలో హాస్టల్ వసతి, భోజన వసతి కల్పించాలని అన్నారు. తద్వారా అక్కడ కోచింగ్ తీసుకునే వారి సంఖ్య పెరిగే దళిత బిడ్డలకు న్యాయం చేసిన వారు అవుతారని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారికి తగిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అంతేకానీ ఫ్రీ కోచింగ్ అని చెప్పి ఇలా దళితులను దగా చేస్తే మాల మహానాడు తరపున ఈ పేద దళిత విద్యార్థుల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గునికంటి కనకయ్య, ఎన్టీ మూర్తి, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నిర్ణయమే ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి

**●సిరిచైతన్య కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో వక్తలు ●ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు**





**ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః** విద్యార్థి దశలోని నిర్ణయమే ఉన్నత శిఖరాలకు చేర్చుకుని సిరిచైతన్య కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గుంటూరి సోమయ్య శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ గుట్టల బజార్‌లో గల సిరిచైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు పీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్, జిల్లా యువజన క్రీడల అధికాఇర పరంధామరెడ్డి, త్రీ టౌన్ సీఐ సర్వయ్య, కళాశాల చైర్మన్ కొప్పు నరేష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహారావు, డైరెక్టర్ కుటుంబ రావులు పాల్గొని ప్రసంగించారు. జీవితంలో అతి కీలకమైన దశ విద్యార్థి దశ అని ఏ నిర్ణయమైన విద్యార్థి దశ నుండి ప్రారంభం అవుతుందన్నారు. చిన్ననాటి నుండి విద్యతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా మక్కువ చూపించాలన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. తల్లిదండ్రులు పడ్డ కష్టాలు పిల్లలు పడకూడదనే ఉద్దేశ్యంతో ఎంతో కష్టపడి చదివిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై పెటుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రణాళికబద్ధంగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాక్షించారు. ఉన్న విద్య, ఉన్నతమైన ఉద్యోగం ఏదైనా సరే సంస్కారబద్ధంగా ఎంత ఎదిగిన ఒదిగి ఉండా లన్న మెధావుల సూచనలను పాటించాలన్నారు. విద్యారుధ్రల సాంస్కృతిక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వచ్చిన అతిథుల చేతుల మీదు గా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్‌ను అందజేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎం రవిందర్, పి శ్రీనివాస్, రామారావు, మధు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం



**కొడకండ్ల, ఫిబ్రవరి25ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠవాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దోర్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాఉడతూ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రతీనెల పరీక్షలు నిర్వహించి చదవడం, రాయడం, గణితంలో కనీస సామర్థ్యాలు రాని పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు క్రమంతప్పకుండా పంపించాలని, అలాగే ఇంటివద్ద హోంవర్కు చేసే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అందెయాకయ్య, ఉపాధ్యాయులు కుసుమ రాజు, గడ్డం కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27,28న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలు

- పెరిగిన జనాబా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 20 శాతం పెంచాలి
- ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లను అమలు చేయాలి
- మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ



**ఖమ్మం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః** ఈ నెల 27,28న ఖమ్మం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే మాదిగ హక్కుల దండోరా మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మాదిర హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగలు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. ఆట పాటలు, పోరాటాలు ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలి ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలి లిడ్ క్యాప్ భూములను సంరక్షించి లెదర్ పార్కులు అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లు ప్రవేశపెట్టడమే కానీ అమలులో మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. హక్కుల సాధన కోసం ఈనెల 27,28న జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందదుకు ఎస్సీ ఎస్టీలు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్ మాదిగ, వైరా నియోజకవర్గ ఇంచార్జి సగ్గుర్తి కోటేశ్వరావు మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి కనకపుడి వీరస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అన్నదానం



**చిల్పూర్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో స్వామివారి కళ్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈకళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణంలో భాగంగా ఆలయ ఈవో శ్రీమాన్ ఎన్.వెంకట్రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, అర్చకులు బి.రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణంలో భాగంగా భక్తులందరికి అన్నదాన ప్రసాద వితరణను హైదరాబాద్‌కు చెందిన దాతలు అరిక సంతోష్, సంధ్యారాణి, కుటుంబ సభ్యులు చేశారు.

# పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో అరుదైన ఆపరేషన్



**పెనుబల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్, ఎంఎస్ సర్జన్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం అరుదైన ఆపరేషన్ చేసి 8 కిలోల క్యాన్సర్ కణితి గడ్డను బయటకు తీశారు. వివరాలిలా ఉన్నాయి... తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం పద్మావతి (52) అనే మహిళ కడుపు ఉబ్బరంతో బాధపడుతూ పెనుబల్లి ఆసుపత్రికి రాగా వైద్యపరీక్షలు అనంతరం ఆమె కడుపులో 8 కేజీల క్యాన్సర్ కణితి గడ్డ ఉందని గ్రహించి ఆపరేషన్ ద్వారా కణితి గడ్డను బయటకు తీశారు. ఈ సందర్భంగా ఎంఎస్ సర్జన్ డాక్టర్ రమేష్, డాక్టర్ అశోక్, స్టాఫ్ నర్స్ కె. శోభారాణి, పి. లక్ష్మిలతో పాటు ఆసుపత్రి సిబ్బందిని పలువురు అభినందించారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులు సహకరించాలి

**-విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం**



**పినపాక ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మువ్వ వెంకటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం కొరకు ప్రతి ఉపాధ్యాయుడికి 6 మంది విద్యార్థులను దత్తత ఇవ్వడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు చదువుకోవడానికి మంచి వాతావరణాన్ని అందించాలని కోరారు. ఇటువంటి సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సబ్జెక్టు పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను సంప్రదించాలని, అదేవిధంగా పాఠశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజర్ కాకుండా చూడాలని కోరారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పిల్లల చదువు విషయంలో అవగాహన స్థాయి గురించి ఉపాధ్యాయులు చర్చించారు. సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం రసాభాస

- సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఉపాధ్యాయుల పనితీరుపై మండిపడ్డ సర్పంచ్‌లు - పంచాయతీ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచులు డిమాండ్

కరకగూడెం,ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ రేగా కాళిక అద్యక్షతన సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ఈ సందర్భంగా అన్ని శాఖలకు చెందిన అధికారులు జరిగిన పనులను సభలో వినిపించారు. అని ౨ శాఖలకు సంబందించి చర్చలు జరుగగా సమస్యలపై పరిష్కారం కొరకు చర్చలు సాగాయి. ఎంపీపీ కాళిక మాట్లడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారలు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు పలు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. అలాగే గ్రామ



పంచాయతీలలో చేసిన పనుల బిల్లులు త్వరగా చెల్లించి ఇబ్బందులు తీర్చాలని కోరారు. ఏడాదికి పైన చేసిన పనుల లక్షల రూపాయల బిల్లులు ఆగిపోయాయని, అప్పులు తెచ్చి పనులు చేస్తే వడ్డి పెరిగి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులకు సమాచారం లేకుండా కార్యదర్శులు డబ్బులు డ్రా చేస్తున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఇలా ఎప్పుడు జరగలేదని ఈ ప్రభుత్వంలోనే ఇలా జరుగుతుందని అన్నారు. జనరల్ బాడీ సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఉపాద్యాయులు స్కూళ్లకు సరిగా రావడం లేదని విద్యాశాఖ అధికారిని సర్పంచ్ అడగగా అయన నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడంతో ఉపాద్యాయుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన సర్పంచులు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీను, ఎంపివో, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.




## సాదా సీదాగా మండల పరిషత్ సర్వసభ్యసమావేశం



అశ్వాపురం,ఫిబ్రవరి25,ప్రభాతవార్త.
మండలకేంద్రంలోని రైతువేదికలో శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్యసమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో మండల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ కొత్తరేషన్ కార్డుల గురించి, జనవరి ఫిబ్రవరి మాసాలలో రాష్ట్రప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సి న ఉచిత రేషన్ బియ్యం ఇవ్వలేదని ప్రస్తావించగా మాకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదని రెవెన్యూ అధికారులు తెలిపారు. బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వం 10లక్షల రూపాయలు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినప్పటికీ నేటివరకు చెల్లించలేదని తెలిపారు. ప్రతిపక్షం లేకపోవడంతో సమావేశం మొక్కుబడిగా సాగిందే తప్ప, సమస్యల పరిష్కారానికి మార్గాలు కనబడలేదు. సమావేశంలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, యుడిసి పద్మావతి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీవెంకటేశుని కళ్యాణ మహోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, :
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో అష్టమ బ్రహోత్స వాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్స వానికి భక్తులు పెద్దత ఎత్తున తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, సేవా



అధ్యక్షురాలు సుమతి, లక్ష్మీపతిగౌడ్, కరుణ, శేషగిరిరావు, వర్మ, సీతారాంరెడ్డి, రాధాకృష్ణ,



ఆలయ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అంతర్జాతీయ మహిళా దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా సేవా అధ్యక్షురాలు సుమతి అన్నారు. ఆమె శనివారం పీవీకాలనీ సీఈఆర్‌క్లబ్ నందు నిర్వహించిన మహిళా దినోత్స వ వేడుకల ఏర్పాట్ల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ వేడుకల్లో భాగంగా మార్చి 4న భద్రాద్రి స్టేడియం నందు మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని, మహిళలు ఉత్సా హంగా పాల్గొనాలన్నారు. 8న బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్ నందు నిర్వహించే మహిళా దినోత్స వ ప్రధాన వేడుకల్లో సేవాసభ్యులు, సింగరేణి ఉద్యోగుల మహిళా కుటుంబసభ్యులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో



డీజీఎం(పర్స నల్) ఎస్. రమేష్, పర్స నల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, లేడీస్‌క్లబ్ సెక్రెటరీ అనిత, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, సేవాసెక్రెటరీ షకీర తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా 2002సంవత్స రంలో ఏరియా విధులకు గైర్హాజరవుతూ వందమస్టర్లు కూడా చేయని ఉద్యోగులకు కుటుంబసభ్యుల సమక్షంలో శనివారం స్థానిక పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయంలో కౌన్సి లింగ్ నిర్వహించారు. తొలుత గైర్హాజరు ఉద్యోగుల ఆరోగ్య, ఆర్థిక, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గైర్హాజరు వలన కలిగే నష్టాన్ని వివరించారు. కారణం లేకుండా విధులకు గైర్హాజరైతే కంపెనీ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్స నల్) ఎస్. రమేష్, టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ వి. ప్రభాకర్‌రావు, మెడికల్ సూపరింటెండెంట్ సురేష్, ప్రాజెక్టు మేనేజర్ రాముడు, పర్స నల్ ఆఫీసర్ రామేశ్వరరావు, వెల్ఫేర్ ఆఫీసర్ మదార్‌సాహెబ్, పిట్‌సెక్రెటరీ బుద్దా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల నిరసన ఆందోళన



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:
విద్యుత్ ఉద్యోగులకు పీఆర్‌సీ అమలుచేయాలని కోరుతూ టీఎస్‌పీఈ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం బీటీపీఎస్ నందు ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎస్. శ్రీనివాసరెడ్డి, బి. ప్రసాద్, రవిప్రసాద్, సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, వీరస్వామి, రాజబాబు, దయాకర్, కె. నర్సి ంహారావు, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఐక్యవేదిక నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:
మణుగూరు మండల మాదిగల ఐక్యవేదిక నూతన కమిటీని ఎన్నుకున్నట్లు శనివారం తెలిపారు. నూతన అధ్యక్షులుగా గంగారపు రమేష్, కార్యదర్శిగా బోయిళ్ల రాజు, ఉపాధ్యక్షులుగా పొడుతూరి రాములు, చుక్కా శంకర్, సహాయకార్యదర్శిగా త్యాగటి చిరంజీవి, పొడుతూరి రాము, కోశాధికారి పడిదల సురేష్, ప్రచార కార్యదర్శి వరికిల్ల కృష్ణ మరో 8మందిని కమిటీసభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని ఏరియా ఎస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, ఆంగోతు మంగిలాల్, యాదగిరి, గురుమూర్తి, శంకర్, గోపి, కాంతారావు, దేవేందర్, శ్రీనివాస్, రాజేష్, రమేష్, సత్యం, ఉపేందర్, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, లక్ష్మీ, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలో పేరు మార్పిడి చేశారని ఆందోళన

**కామేపల్లి:** తహాశీల్దార్ కార్యాలయం ఎదుట కామేపల్లికి చెందిన లకావత్ మంగ్యాతో పాటు వారి కుటుంబ సభ్యులు లకావత్ బావుసింగ్, భీమ్లా, సరిత, నీలరాణిలు శనివారం ఆందోళన నిర్వహించారు. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పట్టాలో పేరు మార్పిడి చేశారని ఆరోపిస్తూ పట్టాను రెవిన్యూ అధికారులు తక్షణమే రద్దు చేయాలని ఆందోళన నిర్వహించారు. తన రెండో భార్య లకావత్ కైక మాలోత్ చిన్నాకు 5.25 ఎకరాలను తమకు గానీ, తమ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పట్టాలో పేరు మార్పిడికి పాల్పడ్డారని మంగ్య ఆరోపించారు. ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులు పరిశీలించి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని వారి కుటుంబ సభ్యులు కోరారు.

## తహసిల్దార్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

పినపాక ప్రభాతవార్త:



నూతన తహసిల్దార్‌గా బాధ్యతుల చేపట్టిన చల్లా ప్రసాదను పలువురు ప్రజాప్రతి నిధులు ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆధ్వర్యంలో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ.. మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులుఅదికారుల సహకారంతో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శేఖర్, హరీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు, అమరాం సర్పంచ్ మోగిలిపల్లి నరసింహారావు, గోగ్గల నాగేశ్వరరావు, సునీల్, కృష్ణంరాజు, నాగభూషణం, మహేష్, శివశంకర్, సుధాకర్, తొలెం కళ్యాణి, సత్యవతి, శ్రీలత, కొమరం రాధాబాయి, సుజాత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# 25వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కొమరారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారం కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు శనివారానికి 25 రోజులైంది. వాంకుడోత్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దీక్షలో కూర్చున్న గుర్రం కాంతమ్మ, గుడిపల్లి మార్తమ్మ, మలిపెద్ది ఎమ్మెల్యే, మలిపెద్ది భద్రమ్మ, మలిపెద్ది కమలమ్మ, మలిపెద్ది కళావతి, కరకపెల్లి పుష్పమ్మ, మల్లిపెద్ది స్వరూ, చిట్టిమల్ల సలోమి, రాజమల్ల సాయమ్మ, మలిపెద్ది బాయమ్మ,



తెలుగు సౌజన్య, కురసం లక్ష్మి, బోయతండా గ్రామ పీవోడబ్ల్యూ కమిటీ ఇస్లావత్ బుజ్జి, బానోత్ రామీ, దారావత్ పద్మ, బానోత్ వాలి, భుక్యా భద్రి, బానోత్ సరోజ, అజ్మీర సిరి, అజ్మీర వాలి అజ్మీర లక్ష్మి, బానోత్ బుజ్జి, అలజ్మీర బుల్లి, బానోత్ భద్రి, జర్పుల పద్మలు 25వ రోజు కావడంతో 25 మహిళలు దీక్షలో కూర్చున్నారు. సాయంత్రం దీక్షల్లో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు యదళ్లపల్లి సావిత్రి, జిల్లా నాయకురాలు కోరం ముతక, నాలి కృష్ణవేణి, యమున, అల్లి మల్లక్క, సమరాతి ఉపేంద్ర, గుగులోత్ వెంకట్రాం, గుగులోత్ కిషన్, ప్రజాపంథా నాయకులు కనకం సత్యం, కుంజ సమ్మయ్య, ఇస్లావత్ కోటేశ్, గుగులోత్ మంగు, ఏమిశెట్టి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ సతీష్, భూక్య కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

------

## 63లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని రాంచంద్రునిపేట గ్రామంలో సీసీ రోడ్లకు శనివారం ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ జీఎస్ నుండి 30లక్షల నిధులు, డిఎంఎఫ్‌టి నుండి 33లక్షల నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణంకు మంజూరైయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపే దిశగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలకు బాటలు వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యరాధ, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు వరప్రసాద్, రామచంద్రునిపేట సర్పంచ్ ఈసాల ఉపేందర్‌బాబు, బోడు సర్పంచ్ ఇర్ప లక్ష్మినారాయణ, మండల ఉపాధ్యాక్షులు చీమల సత్యనారాయణ, భూక్య సైదులు, పొతుగంటి గంగాధర్, శ్రీను, సమ్మయ్య, కృష్ణ, పాపయ్య, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, జగన్నాథం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలి



**టేకులపల్లి,ప్రభాతవార్త:** గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. శనివారం ఏర్రాయిగూడెం గ్రామంలోని యువకులకు వాలీబాల్ కీట్లను పంపిణీ చేశారు. పంచాయతీలో గల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో విద్యపై గల నైపుణ్యాన్ని స్వయంగా ఆడిగి తెలుసుకున్నారు. ఆనంతరం గ్రామంలో అంతర్గత సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ ఈసం నిర్మల అచ్చయ్య, ఎంపీటీసీ రామకృష్ణ, ఉప సర్పంచ్ గుగులోత్ మురళి, నాయకులు ఈది గనేష్, మోకాళ్ల పోశాలు, బోడ మంగీ లాల్, రావూరి సతీష్, సోలం దుర్గారావు, ఊకె ఎర్రయ్య, ఈసం సత్యం, ఊకె బుచ్చయ్య, పాయం లక్ష్మయ్య, ఊకె బజారయ్య, ఈసం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ దశల వారీగా అభివృద్ధి

**డోర్నకల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధికి నోచుకొని ప్రాంతాలను గుర్తించి దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. శనివారం పట్టణంలోని 2వ వార్డు ప్రాంతంలో సిసిరోడ్డు, మురికికాల్వల పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణాన్ని ప్రజల సహకారంతో, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాయకత్వంలో మరిన్ని పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బసిక అశోక్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవానాయక్‌కు ఘన సన్మానం



**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు భూక్య దేవానాయక్‌ను లంబాడా పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాయలంలో సన్మానించారు. ఈ సందర్భంగా దేవానాయక్ మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్మి కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలో తీసుకొచ్చే బాధ్యతలో భాగంగా పీసీసీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో లంబాడ ఉత్యమ నేత శివనాయక్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న మంగీలాల్‌నాయక్, మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు ఆకారపు స్వప్న, రెడ్డినాయక్, భూక్య సరిలాల్‌నాయక్, ధర్మా, అర్జున్ చౌహన్, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం




**కామేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారి వి.రాజ్యవర్ధన్‌రెడ్డి అన్నారు. రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారు అన్నారు. ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ శనివారం రాత్రి నిర్వహించారు. సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను



వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ నేతలు బాలగాని గోపికృష్ణ, జి.రామచందర్‌నాయక్, కామేపల్లి మండల అధ్యక్షులు జర్పుల రామారావు, రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, జిల్లా నేతలు వేముల వెంకట్‌నారాయణ, జాలే శ్రీనుయాదవ్, జర్పుల శేషమ్మ, కొమ్మినేని భద్రయ్య, శక్తి కేంద్ర బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు ప్రజలు పాల్గొన్నారు. తొలుత వి.రాజ్యవర్ధన్‌రెడ్డిని పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. కార్నర్ మీటింగ్‌ల నిర్వహణ కు సంబంధించిన వివరాలపై నివేదికను అందజేశారు.




## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు సబ్ జైలును ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె.ముఖేష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. న్యాయవాదులు నియమించుకోలేని ఆర్థిక స్తోమత లేని కక్షిదారులకు ఉచిత న్యాయ సహాయం ద్వారా న్యాయ సహాయం పొందాలని వారికి ప్రభుత్వం న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ విధంగా నియమించిన న్యాయవాది కేసు పూర్తి అయ్యే వరకు వాదనను వినిపిస్తారని తెలిపారు. జైల్లో ఖైదీలకు ఏర్పాటు చేసే మెనూ టైం ప్రకారం అందుతున్నాయో లేవో అని కక్షిదారుల ను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి జైలు సందర్శన కార్యక్రమంలో న్యాయవాదులు కాంపల్లి ఉమామహేశ్వరరావు, కోర్టు సిబ్బంది స్వామినాథం, సబ్ జైల్ సూపరిండెంట్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో 73 శక్తి కేంద్రాలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజకవర్గంలో 73 శక్తి కేంద్రాలు ఉన్నట్లు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గోపీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుదులోత్ రామచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమసుందర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు విమల్‌కుమార్ జైన్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు భూక్యా శ్రీనునాయక్ తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 53 శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్‌లు పూర్తయ్యాయని, ఈనెల 28 వరకు మిగత కార్నర్ మీటింగులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. కార్నర్ మీటింగుల్లో కేసీఆర్ కుటుంబ పాలన తీరుతెన్నులు, వైఫల్యాలు, దేశానికి కాంగ్రెస్ 60 ఏళ్లు పాలించి అదోగతి చేసిన వైనాన్ని వివరిస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గత 9 ఏళ్ల పాలన, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించడం, జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు బయ్యారం మండల అధ్యక్షుడు ఈసం వెంకన్న, గార్ల మండల అధ్యక్షుడు జస్వంత్ ఠాకూర్, కామేపల్లి మండల అధ్యక్షుడు జర్పుల రామారావు, టేకులపల్లి మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీనాయక్, ఇల్లెందు మండల అధ్యక్షుడు జర్పుల రాంచందర్‌లు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరధ్యదైవం బుడియాబాపు

**డోర్నకల్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** లంబాడ గిరిజనులు ఎంతో ఆరాధ్యదైవంగా పూజించి కొలిచే బోగ్‌బండార కార్యక్రమాన్ని శనివారం మండలంలోని అందనాలపాటు గ్రామంలో సాదువులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని బుడియాబాబుకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఆంగోతు మోహన్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు హరినాయక్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గిరిజన ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటూ పాడిపంటలతో ఆనందంగా ఉండాలని కోరారు.

# సీతమ్మ వారికి బంగారు మంగళసూత్రాలు బహూకరణ





*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని రామాలయంలో గల సీతమ్మ తల్లికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన రామభక్త సమాజం భక్తులు బంగారు మంగళసూత్రాలను విరాళంగా అందజేశారు. ఈ మంగళసూత్రాలు 17 గ్రాముల బరువు కలవని, వీటి విలువ రూ.95వేలు అని వారు వివరించారు. ముందుగా వీరు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ఈ విరాళాన్ని ఆలయ అధికారులు సమర్పించారు.

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య: పువ్వాడ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య అందజేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో తొలివిడతలో 1240 పాఠశాలల్లో వివిధ రకాల సదుపాయాలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ప్రధనంగా పాఠశాలకు కావల్సిన ప్రహరీ,



గదుల నిర్మాణం, త్రాగునీటి వసతి కల్పన, అవసరమైన మరమ్మత్తులు, డైనింగ్ హాల్స్ తదితర పనులు జరుగుతున్నాయని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బృహత్కర కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ రూపొందించిన అభ్యాసన దీపికలను మంత్రి ఆవిష్కరించి విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా గ్రందాలయ చైర్మన్



దిండిగల రాజేందర్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నూతక్కి విగ్రహం ఆవిష్కరించిన పువ్వాడ:**

మాజీ సొసైటీ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులైన నూతక్కి నాగేశ్వరావు గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన విగ్రహాన్ని ఆయన స్వగ్రామమైన నారంవారిగూడెంలో ఏర్పాటు చేశారు. కాగా నూతక్కి విగ్రహాన్ని పువ్వాడ ఆవిష్కరించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



మండలంలో నిర్మాణంలో ఉన్న క్రీడా ప్రాంగణాలను త్వరితగతిన పూర్తిచేయాలని జెడ్పీసిఇఓ విద్యాలత పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడానికి కావల్సిన స్థల సేకరణకు స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎంపిఓ సీతారామరాజు, ఇజిఎస ఎపిఓ నరేష్, ఇఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశం

*దమ్మపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*



దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో హెచ్ఎం మస్తాన్ అలీ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన సత్ప్రవర్తన కలిగిన జీవితాన్ని పొందే విధంగా కృషి చేయాలని అన్నారు. 10వ తరగతి విద్యార్థులంతా మంచి గ్రేడ్‌తో పాస అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పాకనాటి శ్రీను, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంఇఓ కీసరి లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవతారమెత్తిన డిఇఓ



*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*

మండల పర్యటనలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ అవతారమెత్తారు. శనివారం హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ 10వ తరగతి విద్యార్థుల విద్యాబోధన పరిశీలించారు. అనంతరం విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నించారు. విద్యార్థులకు తేలికగా అర్థమయ్యేలా గణితబోధన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని అన్నారు. ఇదే క్రమంలో పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను, మద్యాహ్నభోజన వంటకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కృష్ణయ్య, మాధవరావు, నాగరాజశేఖర్, ప్రభాకరాచార్యులు, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా ప్రాంగణాలపై సమీక్ష

*దమ్మపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*

మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జెడ్పీ సిఇఓ విద్యాలత మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాల చుట్టూ మొక్కలు నాటించాలని పేర్కొన్నారు. మొక్కలు ఎండి పోకుండా నీరు పట్టాలని అన్నారు. ఇంత వరకూ రెవెన్యూ అధికారులు 25 స్థలాలు మాత్రమే వ్రాత పూర్వికంగా ఇచ్చినప్పటికి పై అదికారుల ఆదేశానుసారం అందుబాటులో ఉన్న స్థలాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ కృష్ణ, ఎపిఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం

*సారపాక ప్రభాతవార్త:*







స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్ నందు సైనిక్ కోచింగన తీసుకున్న వారిలో ఏకంగా ఆరుగురు విద్యార్థులు పరీక్ష ఉత్తీర్ణులైనారని బ్రిలియంట స్కూల్ చైర్మన్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. 2023 జనవరి 8న జరిగినటువంటి జాతీయ స్థాయి సైనిక స్కూల ప్రవేశ పరీక్షలో శనివారం ప్రకటించిన సైనిక్ స్కూల్ పరీక్ష ఫలితాలలో విజయం సాధించినందుకు బ్రిలియంట్ విదాయసంస్థల చైర్మన బిఎన్ఆర్ విద్యార్థులను అభినందించారు. ప్రతి సంవత్సరం బ్రిలియంట్ నవోదయ అండ్ సైనిక్ స్కూల్ కోచింగ్ నందు అనేక సీట్లు సాధిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకి మార్గదర్శకాన్ని చూపిస్తునందుకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్‌ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు,



వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

**కారేపల్లి,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణం ఐటిడిఏ ఏర్పాటు చేయాలని జిల్లా గిరిజన సంఘం నాయకులు భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన గిరిజన సంఘం మూడవ మహాసభలో ఆయన మాట్లాడారు. కారేపల్లి, ఏన్కూల్, కొణిజర్ల, కుసుమంచి, వైరా మండల కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, గిరిజన మండలాలలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరాలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలు వైద్యం అందుబాటులో తేవాలన్నారు. గిరిజన వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాని రద్దు చేయాలని మహాసభ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో రామవత్ శ్రీరాంనాయక్, టిజిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడ్ శోభన్, స్థానిక సర్పంచ్ బన్సిలాల్, మండల కార్యదర్శి ఇందిరజ్యోతి, ప్రజా ప్రతినిధులు, వివిధ ఉద్యోగ గిరిజన సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు. -



## శుభకార్యాల్లో పాల్గొన్న మదన్‌లాల్

**వైరా, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీలో పలు శుభకార్యాల్లో వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు నూతన గృహ ప్రవేశ కార్యనరకమం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సోమవరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌లాల్ పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం 12వ వార్డులోని వాసవి కళ్యాణ మండపంలో 1వ వార్డు కౌన్సిలర్ మరికంటి శివ, దేడికుమారి దంపతుల కుమార్తెల జలదిజ కార్తిక్, ఆరాధ్య ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను మదన్‌లాల్ ఆశీర్వదించారు. ఖమ్మంలో మధురనగర్‌లో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మా రోశయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, 11వ వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వర్‌రావు, దొంతెబోయిన గోపి,యండ్రాతి గోపాలరావు, ఏలూరు నర్సింహారావు, తోటకూర వీరబాబు, నల్లమోతు లక్ష్మీనారాయణ, మడిపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పలువురిని పరామర్శించిన మదన్‌లాల్

**వైరా, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** వైరా మండలంలో శనివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. గొల్లపూడి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీరకిరణ్‌కుమార్, తాళ్ళూరి అశోక్‌లను పరామర్శించారు. గోవిందాపురం గ్రామంలో చల్లా ఉపేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గన్నవరం గ్రామంలో ఇటీవల శీలం వెంకటేశ్వరరెడ్డి మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వెంకటేశ్వరరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వైరా మున్సిపాలిటీ 2వ వార్డులో కుంచల అనసూర్య(75) మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి అనసూర్య భౌతికకాయం వదనద పూలమాల వేసి నివాళి అర్పించారు. పరామర్శించిన వారిలో మేడూరి రామారావు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవరాజు, చల్లా నర్సింహారావు, విలసాగరం నరేష్, గుజ్జర్లపూడి నాగభూషణం, ఒర్సు నర్సింహారావు, కొమరనేని వెంకటేశ్వర్లు, తిరుమలదాస్ చంద్రం, నాగేశ్వరరావు, దొంతెబోయిన గోపియాదవ్, బండారు శ్రీను, శేషయ్య, నారపోగు కిరణ్, హరిదాసు కోటేశ్వరరావు, యండ్రాతి గోపాలరావు, గొంటె రమేష్, చింతల నాగేశ్వరరావు, శీలం క్రిష్టారెడ్డి, చింతపల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ కోరే వెంకటేశ్వర్లు, ఏలూరి నర్సింహారావు, శీలం వెంకటరెడ్డి, కోరే క్రిష్ణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, మదుపల్లి క్రిష్ణ, కోరే రాజేష్, వల్లెపు వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, బత్తుల లింగారావు, బండారు వాసు, వేముల వెంకటి, తమ్మిశెట్టి నరేష్ పాల్గొన్నారు.



# జెడ్పిహెచ్ఎస్ గన్నవరంలో తల్లిదండ్రుల సమావేశం

**వైరారూరల్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులను విధిగా పాఠశాలకు పంపించాలని, పదో తరగతి విద్యార్థులు స్పెషల్ క్లాస్‌లకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, క్రమం తప్పకుండా ప్రతిరోజు విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునేటట్లు చూడాలని, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేటట్లు తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. తర్వాత సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. బాల్యవివాహాలు చేయవద్దని విద్యార్థులను ఉన్నత విద్యలు చదివేలా చూడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగశ్రీ, ఉపాధ్యాయులు యోహాన్, భవాని, నాగమోహిని, సూర్యనారాయణ, రామకృష్ణస్వామి, నర్సింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు బుంగా నర్సింహారావు, జానుబాబు, సత్యనారాయణ చారి, సురేష్, నాగూర్‌బీ, ఝాన్సీ, మున్నిసా, రేణుక, కృష్ణమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా సీఎం కేసీఆర్



**కారేపల్లి,ప్రభాతవార్త:** గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలో వైఎస్ఆర్ గార్డెన్‌లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో హైద్రాబాద్ నడిబోడ్డున సేవలాల్ మహారాజ్ , కొమురం భీం భవనాలు నిర్మించి గిరిజనులైన బంజారాల ఆదివాసుల ఆత్మగౌరవ ప్రతికను నిర్మించారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజన బిడ్డల చదువు కొరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల వసతులతో గురుకుల పాఠశాల హస్టల్ ఏర్పాటు చేస్తుందన్నారు. భవిష్యత్తులో గిరిజనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అండదండలు ఉంటాయని అన్నారు.

### ఎంపీపీ భర్తను పరామర్శించిన రాములునాయక్..

ఉసిరికాయలపల్లి ఎంపీటిసి మూడ్ జ్యోతి భర్త మోహన్ ఇటీవల అనారోగ్యంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొంది తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవడంతో ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్, కార్యదర్శి ఇస్లావత్ బన్సిలాల్, తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, భూక్య కుమార్, అడ్డగోడ ఐలయ్య, కారేపల్లి ఎస్ఐపి రామారావు, ప్రజా ప్రతినిధులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికితో కలసి సామాన్య భోజనం



**కారేపల్లి,ప్రభాతవార్త:** కారేపల్లి పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే లువాడ్యా రాములునాయక్ తన పర్యటనను ముగించుకొని వెళ్తున్న క్రమంలో శనివారం కారేపల్లి క్రాస్ రోడ్డు నందు గల సామాన్యుల తీరుగా ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ,అందరితో కలసి భోజనం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నా కూడా ఎల్లుడూ సామాన్య ప్రజలతో మమేకమవ్వడమే ఆయన వ్యక్తిత్వం, ఆయన ఎప్పుడు సామాన్యుడిలా అందరిలో కలసిపోవడమే ఆయనకు ఇష్టం. మంచి భోజనం అందించిన హోటల్ నిర్వాహకులను ఎమ్మెల్యే ధన్యావాధాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధిలో భాగస్వామినవుతా

-త్వరలో హెటిరో డ్రగ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు జాబ్ మేళా -అడసర్లపాడు సభలో ఎంపి పార్థసారథిరెడ్డి

*సత్తుపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*
గ్రామాలలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులలో నేను భాగస్వామ్యుడిని అవుతానని ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టీటిసి సభ్యుడు, రాజ్య సభ సభ్యులు బండి పార్థ సారథిరెడ్డి అన్నారు.

వేంసూరు మండలంలో రూ. 3 కోట్ల 70 లక్షల విలువైన 45 సీసీ రోడ్లు, నాలుగు కమ్యూనిటీ హాల్స్, రెండు గ్రామ పంచాయతీ కార్యాలయాలకు, చౌడవరంలో మహిళలకు ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్స్ షాప్‌లకు రాజ్య సభ సభ్యులు బండి పార్థ సారథిరెడ్డి, లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలతో శనివారం పై అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం అడసర్ల పాడు గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అద్యక్షన జరిగిన కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు బండి పార్థ సారథిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పథవికి పేరు తెచ్చే విధంగా నా వంతు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా, ఆయా గ్రామాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా అన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో హెటిరో డ్రగ్ కంపెనీ ఆధ్వర్యంలో నిరుద్యోగులైన యువతీ, యువకులకు జాబ్ మేళా ఏర్పాటు చేసి 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఈ





సందదర్భంగా ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నటుంటి గొప్ప మానవతా వాది ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి బృహోత్తర పథకాలైన రైతు బంధు, రైత భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముభాకర్, ఒంటరి మహిళ, 57 సంవత్సరాలకే వృద్ధాప్య మరియు పింఛన్లు, 24 గంటలు ఉచిత విద్యుత్ తదితర పథకాలు అమలు చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పార్లమెంట్ పక్ష నేత ఎంపి నామా నాగేశ్వరరావు అన్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టినటువంటి ఈ పథకాలు ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంపీలు , ముఖ్యమంత్రులు సైతం సీఎం కేసీఆర్‌ను ప్రసంశిస్తున్నారని ఈ పథకాలు తాను కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించిన బీజేపి ఇతర ఎంపీలు సైతం నేర్చుకున్నారని ఈ సందర్భంగా ఎంపి నామా అన్నారు. ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పై సంక్షేమ పథకాలు కరోనా కష్ట కాలంలో ఆర్దిక సంక్షోభం ఏర్పడినటప్పటికీ నిలుపుదల చేయకుండా పథకాలను నిర్వరామంగా కొనసాగించిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సంక్షేమ పథకాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వానికి లబ్దిదారులు రానున్న కాలంలో కొండంత అండగా ఉంటూ సీఎం కేసీఆర్‌కు భరోసా ఇవ్వాలని ఎమ్మెల్యే సండ్ర లబ్దిదారులను కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి ఎం. సుమలత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల వెంకట రెడ్డి, కంటె వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దొడ్డా శ్రీలక్ష్మి, వెంకట కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి వేణుగోపాల్‌రెడ్డి, సిడిసి డైరెక్టర్ రపుచ్చకాయల శంకర్‌రెడ్డి, సోషల్ మీడియా నూనె హరిబాబు, మిరియాల ప్రసాద్, సాయిబాబు, కల్లూరు ఏసిపి బొజ్జా రామనుజం, సీఐ హనోక్, పీఆర్ ఏఇ వాసు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హ్యూమానిటీ ట్రస్ట్



*కల్లూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*
మండల పరిధిలోని వాత్స్యానాయక్ తండి గ్రామంలో బానోతు బద్రు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న విషయాన్ని తెలుసుకున్న హ్యూమానిటీ ట్రస్ట్ వారు శ్రీ బినిత మార్కెటర్స్ ప్రొప్రైటర్ బానోత్ చందూలాల్ నాయక్, అదే గ్రామానికి చెందిన దంత వైద్యులు బానోత్ నవీన్ నాయక్ వీరు ఇరువురు కలిసి వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం రూ. 10 వేలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బానోతు రాముడు, హరిప్రసాద్, మాలోతు వీర భుక్యాశ్రీను, బానోతు బద్రు కమిటి సభ్యులు బానోత్ దశరథ నాయక్, శేష్‌కుమార్, వరప్రసాద్, రాజ్‌కోటి, లచ్చు శివ గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్చకులు ప్రసాద్ శర్మ ఆకస్మిక మృతి

*కల్లూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*



మండల పరిధిలోని తెలగవరం మర్లపాడు గ్రామనికి చెందిన అర్చకులు కేతముక్కల ప్రసాద్ శర్మ (53) శుక్రవారం సాయంత్రం ఆకస్మిక గుండెపోటుతో మృతిచెందారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మృతుని కుటుంబ సభ్యులతో చరవాణి ద్వారా మాట్లాడి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం, సానుభూతి తెలిపారు. అర్చకుని భార్య సుజాత, కుమారులు సాయిరాం శర్మ, పవన్‌కుమార్ శర్మలను ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావులతో పాటు సర్పంచ్‌లు, ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కుక్కలతో పాటు రెచ్చిపోతున్న కోతులు



*కల్లూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*
కల్లూరు గ్రామపంచాయితీ పరిధిలో కుక్కలు చేస్తున్న హింసాకాండకు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వాటితో పాటు కోతులు కూడా ప్రజల్ని ఇంకా భయాందోళనలకు గురిచేస్తున్నాయి. కల్లూరు పట్టణంలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా ఇవి భీభత్సం సృష్టిస్తున్నాయి. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీతో పాటు అధికారులు సమస్యను అర్ధం చేసుకుని వెంటనే వాటిని కట్టడి చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ

*తల్లాడ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*
ఉదయం గం. 7.00లకే డిఆర్‌డిఓ విద్యాచందనతో పాటు ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏపిఓ సీహెచ్. కోటయ్య గ్రామాలను సందర్శించారు. శనివారం ఉదయం డిఆర్‌డిఓ విద్యాచందన రంగం బంజర్‌లో జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించి హాజరైన కూలీలకు స్వయంగా హాజరు వేశారు. కొంత మంది కూలీలు ఆలస్యంగా రావడంతో డిఆర్‌డిఓ వారిని వెనక్కి పంపించారు. కూలీలందరూ ఒకేసారి పనికి హాజరు కావాలని, ఇష్టమొచ్చినట్లు పనులకు వస్తే కూలి గిట్టుబాటు కాదని, పద్ధతి మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ షేక్ నజీర్, సర్పంచ్ షేక్ సాధిఖా, కార్యదర్శి కె. నాగేశ్వరరావు, షేక్ ఆసిఫ్‌బాబు పాల్గొన్నారు.




## విశ్వశాంతిలో సైన్స్‌ఫెయిర్ వేడుకలో పాల్గొన్న సీఐ



*సత్తుపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*
సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నోబుల్ విజేత సీవి రామన్ జయంతిని పురష్కరించుకొని పాఠశాలలో 240 నామానాలతో, వర్కింగ్ మెడల్స్‌తో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులతో శాస్త్రీయ ధృక్పథం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకత పెంచడానికి విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు. సైన్స్‌పట్ల విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి భవిష్యత్‌కుఉ శాస్త్ర వేత్తలను తయారు చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు పాఠశాల దశ నుంచే విద్యార్థులకు ఎంతో దోహద పడతాయని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావులు సైన్స్‌తోనే నేటి మానవ జీవనం ముడి పడి ఉందన్నారు. కొత్త పరిశోదనలు సమాజ ప్రగతికి బాటలవుతాయని వారు అన్నారు. ఈ కార్యమ్రకంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు పీఎం కిసాన్ నిధులు సిద్దం



*కల్లూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*
కల్లూరు మండల పరిధిలోని వ్యవసాయ రబీ సీజన్లో ప్రోత్సాహం కొరకు ప్రధానమంత్రి కిసాన్ నిధులు 13వ విడత 11 వేల మంది రైతులకు రైతు ఖాతాల్లో జమలు కానున్నాయని వ్యవసాయ శాఖ అధికారిణి రూప తెలిపారు. మండల పరిధిలోని వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు వారి వారి ఖాతాల్లో వారి యొక్క సొంత భూములు ఆన్‌లైన్ చేసుకుని ఉన్నవారు, అర్హత కలిగిన వారు వారి యొక్క ఖాతాలలో జమలు కానున్నాయని ఆమె తెలిపారు. రైతుల జాబితాత ఆన్‌లైన్ చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం ఈ సందర్భంగా నిర్వహించినట్లు తెలిపారు.

# రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: సిపిఎం సీనియర్ నాయకుడు, ప్రజా నాట్యమండలి కళాకారుడు మార్తి రంగయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం గువ్వలగూడెం గ్రామంలో మార్తి రంగయ్య 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే, అమరజీవి మార్తి రంగయ్యతో పాటు గ్రామంకు చెందిన అమరవీరులు రాచకొండ రామదాసు, మార్తి రామసహాయం, షేక్.రంజాన్‌ల చిత్రపటంలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్, నేలకొండపలి ్ల మండలాల సిపిఎం కార్యదర్శులు సంద్ర ప్రసాదు, కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు దేగల వెంకటేశ్వరరావు, నూతలపాటి అప్పారావు, మార్తి కొండలరావు, మార్తి సూర్యనారాయణ, ప్రజానాణ్య మండలి జిల్లా కార్యదర్శి సదానందం, నామా లక్ష్మీనారాయణ, నందిగామ కృష్ణ, వేగినాటి వెంకటేశ్వర్లు, రవి, గుడిపల్లి నవీన్, గోపి, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# మేలైన పశుపోషణతో అధిక పాల ఉత్పత్తిని సాధించండి

## -డైరీ మేనేజర్ సతీష్‌రెడ్డి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మేలైన పశుపోషణ ద్వార రైతులు అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చునని హెరిటేజ్ డైరీ ఏరియా మేనేజర్ సతీష్‌రెడ్డి వెల్లడించారు. శనివారం మూటాపురం గ్రామం నందు కోదాడ హెరిటేజ్ ఢైరీ ఆధ్వర్యంలో రైతులకు పశుపోషణ, అధికపాల ఉత్పత్తి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు హెరిటేజ్ డైరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. అధిక పాల ఉత్పత్తి కోసం రైతులు చేపట్టాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్ రజనీకాంత్, సూపర్‌వైజర్ మల్లయ్య,రైతులు బెల్లం సుబ్బయ్య, ధనలక్ష్మీ, చావా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు చెరువు మట్టి అక్రమ రవాణా

## -చెరువు నీళ్ళు వదిలేసి మట్టి రవాణా-సాగునీరు అందించే కాల్వలు పూడ్చివేత

### చోద్యం చూస్తున్న రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మట్టి వ్యాపారస్తులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. మండల పరిధిలోని బీరోలు గ్రామాల్లో ఉన్న చెరువు నుండి కొందరు మట్టి అక్రమ వ్యాపారస్తులు రాత్రి సమయాలలో చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తొలుతూ రూ. లక్షలు దండుకుంటున్నారు. చెరువులో నీళ్ళు ఎక్కువగా



ఉండటంతో తూముల ద్వారా నీటిని వదులుతూ మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా బీరోలు గ్రామానికి చెందిన జేసీబీ యజమాని చేస్తున్నాడని స్ధానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా మండల పరిధిలోని అన్ని చెరువులకు నీళ్ళు అందించేందుకు కృషి చేస్తుంటే కొందరు మట్టి అక్రమ దందా నిర్వహించేవారు. చెరువు నీళ్ళను సైతం తూముల ద్వారా వదిలి మట్టిని తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ



చెరువు కింద ఎంద మంతి రైతులు వరి పొలాలను సాగు చేయగా తూముల ద్వారా నీళ్ళు తరలిస్తే పొలాలకు సాగునీరు సరిపోవని ,, అందవని, వచ్చేది వేసవికాలం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు మట్టిని అక్రమంగా ఇటుక బట్టి వ్యాపారస్తులకు విక్రయిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.జూపేడ నుండి కాకరవాయి గ్రామానికి నిత్యం మట్టి అక్రమ రవాణా, మట్టి మాఫియా రెచ్చిపోతుంది. విలువైన గుట్టలు మాఫీయా చేతిలో కరిగిపోతున్నాయి. జూపెడ గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూములలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తువ్వుతున్నారు. అక్రమంగా మట్టి తవ్వుతూ జోరుగా దందా కొనసాగుతున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టింపు లేనట్లు చోద్యం చూస్తూ వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కాకరవాయిగ్రామానికి చెందిన ఓ వ్యక్తి జేసీబీ ఆర్సీ నెంబర్ ఎపి 16బిఆర్ 6633సాయంతో వందల కొద్ది ట్రక్కులతో మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కి రూ. 300లు చొప్పున వసూలు చేస్తూ మట్టి విక్రయాలు జరుపుతున్నారు. ప్రభుత్వ





భూములు, అసైన్డ్ భూములు, గుట్టలు సైతం వదలకుండా గత కొన్ని రోజులుగా అక్రమంగా మట్టి దందా యధేశ్చగా కొనసాగుతుంది. మంట్టి మాఫియాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. మరి అధికారలు దాడులు నిర్వహించి మట్టి తవ్వకాలను అరికడతారో...? లేదో...? వేచి చూడాలి.

# పురుగుమందు సేవించి రైతు ఆత్మాహత్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కందుల ప్రతాప్‌రెడ్డి (46) అనే రైతు ఈ నెల 12వ తేదీన పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కుమారుడు కందుల వినోద్‌రెడ్డి దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు ప్రతాప్‌రెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడు సంవత్సరాలుగా మిర్చి, పత్తి పంటలు సాగుచేస్తూ పంటలు సరిగా పండక తీవ్ర నష్టాన్ని చవిచూశాడు. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా మిర్చి పంటను వేసి పంట పండకపోవడంతో ఆర్ధికంగా నష్టపోయి తరుచూ బాధపడుతూ ఉండేవాడని, ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీన ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించామని, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేవలం వ్యవసాయంలో ఆర్ధికంగా నష్టపోవడం వల్ల పురుగుమందు తాగి మృతిచెందాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఏఎస్సై డీ.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

# పేరెంట్స్, టీచర్స్ సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్, టీచర్స్ సమావేశం పాఠశాల హెచ్‌ఎం అపకా శంకర్ అధ్యక్షతన జరిగింది. హెచ్‌ఎం శంకర్ మాట్లాడుతూ . పిల్లల హాజరుశాతం వారు సబ్జెక్టుల వారీగా పిల్లలతో ముఖాముఖి ఏర్పాటు చేశామని, పిల్లల క్రమశిక్షణ భవిష్యత్తులో రాబోయే పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి అనే విషయాలపై తల్లిదండ్రు లకు వివరించారు. ఉదయం సమయంలో ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులు ప్రాక్టిస్ అవ్వడం, మధ్యాహ్నం సమయంలో జరిగే స్కూల్ పిరియడ్స్‌లో జరిగే సబ్జెక్టు ఫాలో అవ్వడం, సాయంత్రం లాంగ్వేజెస్ కంప్లీట్ చేస్తూ చదవాలని టీచర్‌లు, పిల్లలను సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, శ్రీవిద్య, సరిత, కుమారి, టీచర్‌లు లక్ష్మణ్,బాలాజీ,రామకృష్ణ,రజిత, సునీత,సరోజిని, పాల్గొన్నారు.




# మండలంలో పొంగులేటికి ఘన స్వాగతం



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం తిరుమలాయపాలెం మండల పరిదిలోని పలు గ్రామాల్లో జరిగిన శుభకార్యలలో పాల్గొన్నారు. మొదట సుబ్లేడ్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్‌పస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి నివాసంలో అల్పాహారం స్వికరించారు అనంతరం రఘునాథపాలెం బిఆర్ఎస్ నాయకులు వారా వెంకటేశ్వరావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు అనంతరం కాకరవాయి గ్రామంలో ఓ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను దివించారు మరియు మురయు ముజాతీపురం గ్రామంలో పుష్ప అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను దీవించారు. మొదట పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ టిఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకులు మదినేని బేబీ స్వర్ణకుమారి జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య బిఆర్ఎస్ జిల్లా నాయకులు రామ సహాయం నరుష్ రెడ్డి కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు పుల్లూరు ఏకమ్మ నాగరాజు మాజీ సర్పంచ్ వీరన్న ఎంపీటీసీ గుగ్గిల అంబేద్కర్ ఉపసర్పంచ్ సిరి గద్దె ఉపెందర్ బిఆర్ఎస్ నాయకులు కటుకూరి శ్రీనివాస్ రెడ్డి మోర బిక్షం పొంగులేటి అభిమాని బోడపట్ల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావు మృతి సిపిఎంకి తీరని లోటు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు చావా అప్పారావు మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శనరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వెల్లడించారు. శనివారం మూటాపురం గ్రామంలో చావా అప్పారావు మృతదేహన్ని వారు సందర్శించి ఎర్రజండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. పోతినేని మాట్లాడుతూ చావా అ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావం కల్గి పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బివికే శ్రీనివాసరావు, వాసిరెడ్డి వీరభద్రం, బాగం అజిత, చావా కోటేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, బెల్లం లక్ష్మీ, ఏలూరి రంగారావు, అజయ్‌బాబు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సికింద్రాబాద్‌కు చెందిన ఉదయ్‌రాణి అనే భక్తురాలు రూ.50వేల విరాళాన్ని ఆలయ అధికారులు శనివారం సమర్పించారు. ముందుగా శ్రీస్వామి వారి దర్శనం చేసుకుని అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు సమర్పించారు.

# వాడవాడకు పువ్వాడ

## 55వ డివిజన్‌లో మంత్రి పర్యటన

**- మంత్రి పువ్వాడ దృష్టికి పలు సమస్యలు..**

**తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**



ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః

వాడ వాడ పువ్వాడలో భాగంగా సోమవారం రెండో రోజు ఖమ్మం నగరంలోని 38వ డివిజన్ ఖిల్లాలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ బ్యాంక్ కాలనిలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నివాస ప్రజలు వివరించిన ఆయా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభిని ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధ్యం, డ్రెయిన్ల తదితర సమస్యలను ఉన్నట్లు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయలని అధికారులను మంత్రి సూచించారు. బైపాస్ రోడ్ నాగభూషణం కిరణం వద్ద గల ఇళ్ళ ప్రజలు పలు సమస్యలను వివరించారు. వంగి ఉన్న విద్యుత్ స్తంబాలు, ప్రమాదకరంగా ఉన్న స్తంబాలు తక్షణమే తొలగించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపదుతున్న కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్, ఆసరా పెన్షన్లు, ఇతర అనేక సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అందాలనే ప్రజలను నేరుగా కలిసి అడిగి తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. హైదరా బాద్ నగరం తరువాత అంత వేగంగా ఖమ్మం దినదినాభివృద్ధి చెందుతోంది అని, ఖమ్మం నగరంలో ప్రజలకు నిత్యావసరం అయిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాట్లు చేశామని, ఇటీవలే రూ.180 కోట్లతో ఖమ్మం మున్నేరు పై తీగల వంతెన నిరాణ కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అభివృద్ధిలో వెనుకడుగు వేయకుండా ప్రజలకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చేయాల్సిన అభివృద్ధిపై మరింత దృష్టి పెడతామని పేడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు మోతారపు శ్రావణి, రాపర్తి శరత్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, విద్యుత్ ఏడిఇ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు : పోలీసు కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి 27వ తేదీ నుండి 2023 మార్చి 6 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆంక్షలు అమలుల్లో వున్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. గుంపులుగా తిరగటం నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగవుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 30 పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. డిజె లకు అనుమతి లేదు నివాస, వాణిజ్య ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో పగటి, రాత్రి సమయాలలో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న డిజె లతో ఊరేగింపులు చేస్తూ పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు,తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న డిజెలకు అనుమతి లేదని తెలిపారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై మెట్రోపాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్, 2016 ఐపిసి 188, యుస్ 76 శిక్షకు బాధ్యత వహిస్తారు.

# పట్టపగలే ఆకాశంలో చుక్కలు చూపిస్తున్నారు

**-రేగా హయాంలో పినపాక అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్లింది**

**-దోచుకోవడం, దాచుకోవడంతోనే కాలం వెల్లబుచ్చుతున్నారు**

**-ప్రజలు ఆయన్ను ఎప్పుడో డిలీట్ చేశారు**

**-మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 25ః

పినపాక నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని సోషల్ మీడియాలో సొల్లు కబుర్లు చెబుతూ నియోజకవర్గ ప్రజలకు స్థానిక శాసన సభ్యులు రేగా కాంతారావు పట్టపగలే ఆకాశంలో చుక్కలు చూపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎద్దేవ చేశారు. శనివారం స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాల్ వేదికగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావు పని తీరుపై మాజీ ఎమ్మెల్యే పాయం తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. రేగా ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయన పదవీకి తోకగా మరో మూడు పదవులు వచ్చాయే తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమని పాయం ఆరోపించారు. రేగా హయాంలో పినపాక నియోజకవర్గ అభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లిందని దుయ్యబట్టారు. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తన హయాంలో తాను సాధించి పెట్టిన అభివృద్ధి పనులు, నిధులకు శంకుస్థాపనలు చేయడం, శిలా ఫలకాలు ఆవిష్కరణలు చేయడం తప్ప రేగా కొత్తగా నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదని పాయం అన్నారు. 2018 ఎన్నికల్లో రేగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని ఏ ఒక్క హామీనైనా నెరవేర్చి ఉంటే ప్రజల ముందుకు వచ్చి ఇది నేను చేశాను అని ధైర్యంగా చెప్పుకోవాలని పాయం డిమాండ్ చేశారు. 100 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభించానంటూ ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా దమ్ముంటే శాశ్వత ప్రాతిపదికన వైద్యుల నియామకం ఎందుకు జరగడం లేదో ప్రజలకు తెలపాలన్నారు. ఇటీవల కాలంలో సరైన వైద్య సేవలు అందక 100 పడకల ఆసుపత్రిలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందడం దురదృష్టకరం అన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి దందాలకు, కబ్జాలకు పదవులు వాడుకోవడంతోటే రేగా కాలం గడుపుతున్నారని పాయం ఆరోపించారు. తనకు మూడు పదవులు ఉన్నాయని తోకలు తగిలించుకుని, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తానే సన్నిహితుడిని అంటూ గొప్పలు చెప్పుకుంటున్న రేగా కాంతారావు ఏనాడైన ఆదివాసీల సంక్షేమం పట్ల అసెంబ్లీలో ఒక్క మాటైనా మాట్లాడిన సందర్భం ఉంటే నియోజకవర్గ ప్రజలకు తెలిపాలన్నారు. పోడు పట్టాల కోసమే పార్టీ మారానని వారు ప్రకటించుకున్న రేగా కాంతారావు 2009లో తాను ఇచ్చిన పోడు పట్టాలు తప్ప రేగా హయాంలో గిరిజనులకు ఇచ్చిన ఒక్క పట్టా అయిన చూపించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తాజా జాయింట్ సర్వేలో నియోజకవర్గం వ్యాప్తంగా 29,216 పోడు పట్టాలకు దరఖాస్తులు వచ్చాయని వాటి ఆధారంగా నియోజకవర్గంలో గిరిజన, గిరిజనేతర నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్న 1,03,116 ఎకరాల పోడు భూములకు దమ్ముంటే ముఖ్యమంత్రి చేత పట్టాలు ఇప్పించాలని పాయం డిమాండ్ చేశారు. తాను సాధించానని చెప్పుకుంటున్న ఒట్టివాగు ప్రాజెక్టు, పులుసుబొంత ప్రాజెక్టులకు తన హయాంలోనే బీజం పడిందని ఏనాడో తాను నిధులు మంజూరు చేయిస్తే వాటి పనులు చేయించడం చేతకాక బడ్జెట్ పెరిగిందనే సాకుతో తాజాగా తానే అన్ని సాధించినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని రేగాపై మండిపడ్డారు. పినపాక నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తే మణుగూరును రెవెన్యూ డివిజన్ చేస్తానని మేనిఫెస్టోలో ఇచ్చిన తొలి హామీ ఏమైందని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటూ ఏదైనా జరిగితే అది ఆయన పక్కన ఉన్న 10,15 మంది బజన పరుల ఆర్థిక అభివృద్ధి తప్ప మరొకటి కాదన్నారు. నియోజకవర్గంలో గడిచిన నాలుగేళ్లుగా రేగా సాగించిన కబ్జాలు, సెటిల్‌మెంట్‌లకు సంబంధించి దేని ద్వారా ఎంతెంత సంపాదించారన్నది వాటిలో ఎవరెవరు లబ్ది పొందారన్న ప్రతి అంశానికి బాధితుల వద్ద నుండి ఫిర్యాదుల రూపంలో తన వద్ద ఆధారాలున్నాయని, సమయం, సందర్భం వచ్చినప్పుడు వివరంగా విలేకరుల ఎదుట ఉంచుతానన్నారు. పొంగులేటి బయటకు వస్తే తప్ప పాయం కనిపించరని ఆరోపిస్తున్న రేగాకు తాను చెప్పగలిగేది ఒక్కటే అన్నారు. పొంగులేటి తనకు గాడ్‌ఫాదర్ అని తన ప్రతి చర్య ఆయన కనుసన్నల్లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. పినపాక నియోజకవర్గ ప్రజలు తనను డిలీట్ చేశారని ప్రచారం చేస్తున్న రేగాను ప్రజలు ఎప్పుడో డిలీట్ చేశారన్న విషయం తెలుసుకోవాలన్నారు. రేగా లాగా తాను డబ్బులకు, పార్టీలకు అమ్ముడు పోవడం లేదన్నారు. పాయం ఎప్పటికీ రియల్ హీరోనేనని తనను తాను అభివర్ణించుకున్న పాయం రేగా ఓ దొంగ అన్నారు. గిరిజన, గిరిజనేతరుల మధ్య చిచ్చు పెడుతూ సైకో ఆనందాన్ని పొందుతున్న రేగాకు ప్రజలు అతిత్వరలో బుద్ధి చెప్పుతారన్నారు. నాలుగేళ్ల తన పదవీ కాలంలో సంపాదించిన కోట్లాది రూపాయలతో ఓట్లు కొనడం ద్వారా ఈజీగా గెలవచ్చు అనుకుని రేగా కలలు కంటున్నారని పాయం అన్నారు. దోచుకున్న సొమ్ము ఎంత ఖర్చు పెట్టిన తప్పు లేదన్నారు. చేయని పనులు చెప్పుకోవడం తనకు చేతకాదని తాను చేసిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకుని సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టుల ద్వారా ప్రజలను మభ్యపెట్టి మానసిక ఆనందం పొందడం రేగాకే సాధ్యం అవుతుందని దుయ్యబట్టారు. మణుగూరు మండల పరిధిలోని చినరావిగూడెం వద్ద గోదావరిపై నిర్మించాల్సిన పర్ణశాల వంతెనకు మంజూరైన నిధులు సరిపోక అధనపు నిధుల కోసం ప్రయత్నిస్తున్న సందర్భంలో ముందస్తు ఎన్నికల మూలంగా అది సాధ్యం కాలేదని దానిపై కూడా రాద్దాంతం చేస్తున్న రేగా దమ్ముంటే తాను నిర్మించి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే రేగా తనపై చేస్తున్న ఆరోపణలకు ఆయన్ను ఏ జంతువుతో పోల్చిన అవి కూడా సిగ్గుపడతాయని పాయం పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాల్సి వస్తే తానే ముందు వరసలో ఉంటూ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచ్‌లు పుచ్చకాయల శంకర్, తరుణ్‌రెడ్డి, కనకయ్య, సుబ్బారెడ్డి, కటుకూరి శ్రీనివాస్, జీవరత్నం, రాజేష్, హరిశంకర్, పల్లపు తిరుపతేష్, పాతూరి వెంకన్న, మధుకుమార్, మైబూబ్‌పాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.